స్థాపితము 1925 రిజిష్టర్ నెం. A 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 45 : : హైదరాబాద్, శుక్రవారం 17-2-1961 : : 4 పేజీలు: 7 నయాపైసలు

తిరుపతిలో వ్యవసాయ కళాశాల స్థాపన

హైదరాబాద్, ఫిబ్రవరి 16

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి అనుబంధంగా తిరుపతిలో మరో వ్యవసాయ కళాశాల నెలకొల్పబడుతుందని రూఢిగా తెలుస్తున్నది. దీనితో రాష్ట్రంలో మూడు వ్యవసాయ కళాశాలలు యేర్పడినట్లు చెప్పవచ్చు. ప్రస్తుతంఉన్న రెండు కళాశాలలో మొదటిది రాజేంద్రనగర్ లోను మరొకటి గుంటూరుజిల్లా బాపట్లలోను నిర్వహించబడుచున్నవి. కొత్త కళాశాల నిర్మాణపు యేర్పాట్లు చూడటానికి దాని వివరాల సేకరణకు వ్యవసాయశాఖ డైరెక్టర్ అధ్యక్షతన ఒక సంఘము వేయబడిందని, దానిలో మరో యిద్దరు సభ్యులు నియమితులయ్యారని అధికార ప్రతినిధి ఒకరు నేడు వెల్లడించారు.

కళ్లికోట కాలేజి లాటరీ
(బరంపురం)
కాలేజి సహాయార్థం
ఫస్టు ప్రయిజు రు. 1,00,000
యింకా అనేక వందల ప్రయిజులు. ముగింపు 31-5-61 కలుపు 11.6.61 టిక్కట్టు 1 కి రు. 1-00 3 టిక్కట్లు రు. 2.50 6 టిక్కట్లు రు. 4-75. 9 టిక్కట్లు రు. 7-00 15 టిక్కట్లు రు. 10-00 19 టిక్కట్లు రు. 12-00 టిక్కట్లు అమ్మే ఏజంట్సుకు 19 టిక్కట్లు గల ఫ్రీ పెయిడ్ బుక్కు 1 కి రు. 8-00 రిజిష్టరూ పోస్టేజి అదనం సమాధానం కావలసినవారు రిప్లయికార్డు వ్రాసేది. మీకు కావలసిన టిక్కట్లకు M. O. పంపేది.
S. సుభద్రయ్య
డిస్ట్రిబ్యూటరు: కాకినాడ, తూ. గో. జిల్లా.

ద్విసభ్య నియోజకవర్గాల రద్దుకు లోకసభలో బిల్లు ప్రతిపాదన

విశ్వ విద్యాలయాల గ్రాంట్ల కమిషన్ అధ్యక్షులు డా॥ కృష్ణ అకాల మరణం

గొప్ప విద్యావేత్తను కోల్పోయామని డా॥ శ్రీమాలి విచారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16

విశ్వవిద్యాలయాల గ్రాంట్ల కమీషన్ అధ్యక్షులు డా॥ వి. ఎస్. కృష్ణ ఇచట కేంద్ర సచివాలయ భవనంలో కేంద్రవిద్యామంత్రి డా॥ కె.ఎల్. శ్రీమాలి గదియందు ఒక సమావేశంలో పాల్గొంటూ అకస్మాత్తుగావచ్చిన గుండెపోటు వల్ల నేడు మరణించారు.

డా॥ కృష్ణ యీమధ్యనే శ్రీసి.డి. దేశ్‌ముఖ్ స్థానంలో విశ్వవిద్యాలయ గ్రాంట్ల కమిషన్ అధ్యక్షులుగా నియుక్తులై ఫిబ్రవరి 9న జరిగిన ఒకే ఒక కమిషన్ సమావేశంలో పాల్గొన్నారు. ఆయన 12సంవత్సరాలపాటు ఆంధ్ర విశ్వకళా పరిషత్తు ఉపాధ్యక్షులుగా పనిచేశారు. డా॥ కృష్ణకు గుండెపోటు రావటం యిది మూడో పర్యాయమట. చనిపోవునప్పటికి వారి వయస్సు 58 సంవత్సరాలు ఆయనకు భార్య. 9 సంవత్సరాల వయస్సుగల ఒక కూతురు ఉన్నారు.

డా॥ శ్రీ మాలి గదిలో యేర్పాటైన సమావేశంలో ఢిల్లీలో ఫెడరల్ విశ్వవిద్యాలయ స్థాపన విషయం చర్చించ బడుచుండగా శ్రీ కృష్ణకు మృత్యువు సంభవించింది. ఈ విశ్వవిద్యాలయము దేశమంతటిపై అధికారముకలిగి విదేశీ విద్యార్థులను కూడ చేర్చుకొనుటకుకూడ హక్కు కలిగి యుంటుంది. ఇది ఫోర్డుఫౌండేషన్ సంస్థ సహాయంతో స్థాపింపబడనున్నందున ఫౌండేషన్‌కు చెందిన ప్రతినిధులు 11 గంటలకు సమావేశంలో పాల్గొనవలసి యుండెను. డా॥ కృష్ణ మంత్రితో కొన్ని విషయాలు చర్చించుటకు 10-45 గంటలకే అచటికి వచ్చారు. విద్యాశాఖ కార్యదర్శి శ్రీ పి. ఎన్. కృపాల్, ఢిల్లీ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా॥ సిద్ధాంత, ఆర్థిక మంత్రిత్వ ఆర్థిక విషయాలశాఖ కార్యదర్శి శ్రీ ఎల్.కె. ఝా కూడ మృత్యువు సంభవించినపుడు అచట ఉన్నారు. సమావేశం ఆరంభింపబడిన 2 నిమిషాలలోనే డా॥ కృష్ణ అయాసముతో శ్వసిస్తూ ఉండుటను డా॥ శ్రీ మాలి గమనించి శీఘ్రముగా వైద్యసహాయానికిశ్రీప్రయత్నాలు చేశారు. సహాయమందకముందే 2నిమిషాల పోటుతర్వాతఆయనతేబులుపై తలనాన్చి ప్రాణము విడిచారు. ఈ వార్త అందిన తక్షణమే శ్రీమతి కృష్ణ అచటికి వెళ్ళింది. ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, రక్షణ కార్యదర్శి శ్రీ టి. పుల్లారెడ్డి, డా॥ హుమాయూన్ కబీర్ కూడ డా॥ శ్రీమాలిగదికివచ్చారు మృతదేహాన్ని డా॥ కృష్ణ నివాస గృహమయిన కోటాభవనానికి తీసుకవెళ్ళిన వెంటనే పాఠశాలనుండి కూతురును తీసుకవచ్చారు. విశ్వవిద్యాలయాల గ్రాంట్ల కమిషను కార్యాలయం గౌరవసూచనగా మధ్యాహ్నం మూయబడింది.

డా॥ కృష్ణ ఈమధ్యనే గ్రాంట్ల కమిషన్ అధ్యక్షులుగా నియమితులయిన పిదప వారెక్కువకాలం ఆపదవిలోనుండి సేవచేయగలరని శంకించగా వారికి మృత్యువు అకస్మాత్తుగా సంభవించిందని డా॥ శ్రీ మాలి విచారం వెలిబుచ్చారు. గొప్ప విద్యావేత్తఅయిన శ్రీకృష్ణ మృతివల్ల గొప్ప నష్టం సంభవించిందని కూడ ఆయనన్నారు.

కమిషన్ అధ్యక్షత స్వీకరించుటకు పూర్వంకూడ డా॥ కృష్ణ కమిషన్ సభ్యులుగా ఉండుటే కాక 1957లో అంతర్విశ్వవిద్యాలయాల సంఘాధ్యక్షులుగా వ్యవహరించారు.

సింధుజలాల ఒడంబడిక క్రింద రు. 83 కోట్లు

భారత ప్రభుత్వం పాకిస్తాన్‌కు చెల్లించాల్సి ఉందని రాజ్యసభలో వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16

సింధునదీ జలాల ఒడంబడిక క్రింద పాకిస్తాన్‌లో కొన్ని వనులనుస్థలమార్పుతో నిర్వహించుటకగు ఖర్చునిమిత్తం భారత ప్రభుత్వం తన భాగముగా పాకిస్తానుకు చెల్లించవలసిన డబ్బువిషయం పరిశీలనలో యుందని నేడు రాజ్యసభలో కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి ఉపమంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ శ్రీ రఘునాథ్ సింగ్, తదితరులకు తెలిపారు. భారతప్రభుత్వ భాగం రు. 83 కోట్లు 10సమానవాటాలలో చెల్లించాల్సి యుంది. మొదటి వాటా ఫిబ్రవరి 14న రొక్క రూపంలో చెల్లించబడిందని కూడ ఆయన తెలిపారు.

లుముంబా ఆతని అనుచరుల శవాలు

వారి బంధువులకు అప్పగించాలని రాజేశ్వర దయాళ్ డిమాండు

లియోపాల్డువిల్లి, ఫిబ్ర 16

హత్య చేయబడిన లుముంబా మరియు ఆతని ఇద్దరు సహచరుల దేహాలు వారి కుటుంబాలకు అప్పగించవలెనని కటాంగా ప్రధాని శ్రీంబేను సమితి ప్రత్యేక ప్రతినిధి శ్రీ రాజేశ్వరదయాళ్ కోరారు.

వీరి శవాల తగు గౌరవ మర్యాదలతో ఖననం చేయాల్సిఉన్నదని కావున మానవతా దృష్ట్యాకైనా వారిని వారి కుటుంబాలకు అందచేయాలని శ్రీ దయాళ్ కోరారు.

కివు లేక ఓరియంటేల్ రాష్ట్రాలలో ప్రవేశిస్తూ బెల్జియం జాతికి చెందిన ఏ సైనిక వ్యక్తి కాన్పించినా వెంటనే కాల్చివేయవలసినదిగా శ్రీరాజేశ్వర దయాళ్ ఉత్తర్వుచేశారు. ఈరాష్ట్రాల ప్రక్కనేగల రాండా ఉరుండి నుండి వీనిపై దాడికి సన్నాహాలు జరుగుతున్నాయని బెల్జియం మొబుటుకు సహాయపడున్నదని తెలిసి ఇట్టిఉత్తర్వు ఇవ్వనైనది.

జబల్‌పూరులో తాత్కాలిక నిరుద్యోగం

జబల్‌పూర్, ఫిబ్ర 16

ఈమధ్య జబల్‌పూర్ మరియు దాని పరిసరాలలో ఏర్పడిన కల్లోలాల వల్ల వందలాది బీడీ కార్మికులు రోజు కూలీకి పనిచేసేవారు నిరుద్యోగులయినారు.

సమితి కాంగోలో సమర్థవంతంగా పనిచేయాలి

లేకున్న అచటినుండి విరమించుకొనుట ఉత్తమమని నెహ్రూ అభిప్రాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16

అంతర్జాతీయ సమితి కాంగోలో సమర్థవంతంగా పనిచేయాలనీ, అలాకాకున్న అచటినుండి విరమించుకోవాలనీ నేడు ప్రధాని మంత్రి శ్రీ నెహ్రూ నొక్కి వక్కాణించారు.

రాజ్యసభలో ప్రశ్నలకుత్తరములిస్తూ భద్రతా సంఘము ముందున్న రష్యా, తదితర దేశాల ప్రతిపాదనలపై వ్యాఖ్యానించ నిరాకరించారు. కాని కాంగో శాంతిని భగ్నం చేయుచున్న స్థానిక సైన్యాలుగా వ్యవహరించు వారిని అదుపులో నుంచుటకు సమితి అవసరమైతే సైనికచర్య తీసికోవాలని నెహ్రూ స్పష్టీకరించారు.

శ్రీ నవాబ్ సింగ్ చౌహాన్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ కాంగో యందలి పరిస్థితి, యీ విషయంలో సమితి దృక్పథంలో చాలా మార్పు వచ్చినదనీ, పార్లమెంటును పునఃసమావేశపరచాలను విషయము వెనకకు నెట్టివేయబడిందనీ, పార్లమెంటు సమావేశము, యితర కొన్ని విషయాలు ముఖ్యమైనవైనా వాటికి బదులుగా యితర కొత్త విషయాలు చాలా ప్రాముఖ్యం వాల్సాయనీ శ్రీనెహ్రూ అన్నారు.

సమితి కాంగో నుండి బయటికి రావాలని రష్యా చేసిన ప్రతిపాదన విషయంలో భారత ప్రభుత్వ వైఖరిని తెలుపవలసిందిగా శ్రీ లింగం కోరగా యీ విషయాలలోతాను శ్రీఘ్రంగా కల్పించుకోవడం లేదనీ, ఇది మిక్కిలి కష్టదశ అనీ, సమితి కాంగోలో సమర్థవంతంగా పని చేయాలనీ, అలా చేయకున్న తనంతటతానే ఉపసంహరింపబడుతుందనీ శ్రీ నెహ్రూ అభిప్రాయపడ్డారు.

కాంగోలో శాంతి భద్రతలు నెలకొల్పుటకు ప్రస్తుతం సమావేశంలో నున్న భద్రతా సంఘం గట్టి చర్యలు తీసికొనున్న కాంగో యందలి భారత సైన్యాన్ని ఉపసంహరించుకొనుటకు భారత ప్రభుత్వం నిర్ణయించిందా? "అని శ్రీ లింగం ప్రశ్నించగా భవిష్యత్తు విషయానికి నేనెట్లు సమాధానమివ్వగలను" అని శ్రీ నెహ్రూ అన్నారు.

సమితి సమర్థవంతంగా పనిచేయాలని అనుటలో అవసరమేర్పడిన అచటనున్న విదేశీయులతో పోరాడి వారిని బయటికి నెట్టాలని నెహ్రూ అభిప్రాయం కలిగియున్నాడేమోనని శ్రీ ఇస్వంత్‌సింగ్ సందేహం వెలిబుచ్చగా ఆయన విదేశీయులను బయటికి గెంటాలని అనుకుంటున్నాడేమోనని, కాని నిజంగా కాంగో యందు కొన్ని శక్తులు స్థానిక సైన్యాలమని అశాంతి కలిగించుచున్నారనీ, అట్టి వారిపై గట్టి చర్య తీసికోవాలనునదే తన ఉద్దేశమనీ శ్రీ నెహ్రూ తెలిపారు.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు ఫిబ్రవరి 16

ప్రారంభం	32-37
ముగింపు	32-43

బిల్లును ప్రజాభిప్రాయానికి నివేదించాలని కొందరి సూచన

కొత్తఢిల్లీ, ఫిబ్రవరి 16

ద్విసభ్య పార్లమెంటరీ మరియు అసెంబ్లీ నియోజకవర్గాల రద్దు, వాని స్థానే ఏకసభ్య నియోజకవర్గాల నిర్మాణానికై కేంద్ర న్యాయమంత్రిఅశోక్ సేన్ నేడులోకసభలోబిల్లును ప్రతిపాదించారు.

ఇప్పటివరకు ద్విసభ్యనియోజకవర్గాల ద్వారా షెడ్యూల్డు కులాలు మరియు తెగల వారికి రిజర్వేషన్ కల్పించబడినదని వారు చాలాకాలం నుండి ద్విసభ్య నియోజక వర్గాలకు బదులు ఏకసభ్య నియోజకవర్గాల ద్వారానే ఇట్టి రిజర్వేషన్ సౌకర్యాన్ని కలిగించడం తమకు ఎక్కువ సౌకర్యంగా ఉంటుందని తెలుపుతున్నారని అందువల్లనే ఈ బిల్లు ప్రవేశపెట్టడ మవుతున్నదని కేంద్ర న్యాయమంత్రి శ్రీ సేన్ తెలిపారు. పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా గూడా ద్విసభ్య నియోజక వర్గాలకన్నా ఏకసభ్య నియోజక వర్గాలే యోగ్యమయినవని వీరన్నారు. ద్విసభ్య నియోజక వర్గాల విభజించే పని ప్రధాన ఎన్నికల కమిషనర్ అనుకూలాననుకూలాలకు వదలివేయబడగలదన్నారు

మహావీర్ త్యాగి (కాం. యు.పి) ఈబిల్లును ప్రజాభిప్రాయానికై సర్క్యులేట్ చేయాలని ఒక సవరణను ప్రతిపాదించారు. ద్విసభ్య నియోజకవర్గాలు ఉండటం వలననే షెడ్యూల్డు కులాలు తెగలవారికి ఎక్కువప్రయోజనము ఉన్నదని వీనిని రద్దుచేయడం వలన వారికి నష్టం సంక్రమించగలదని అన్నారు.

రామ్‌సేవక్ యాదవ్ (సో.యు.పి) ద్విసభ్య నియోజక వర్గాల రద్దువల్లనే అభ్యర్థి ఇతరకులాల వారిని గూడా ఆశ్రయించడానికి సమాజంలో సంఘటితత్వాన్ని తేవడానికి వీలవుతుందని వాదించారు.

ఎన్. శివరాజ్ (రి. మద్రాసు) ఈబిల్లును తాము ఆమోదిస్తున్నామని రిజర్వేషన్ విధానం తమకు యిష్టము లేదని అన్నారు.

ఆర్.ఎల్. జాంగ్‌డే (కాం.మ.ప్ర) 1970 వరకు రిజర్వేషన్ పద్ధతిని రద్దు చేయాలని అన్నారు. పండిత్ కాశూర్‌దాస్ భార్గవా ద్విసభ్య నియోజక వర్గాలు రద్దుచేయకూడదని అన్నారు. పి.టి. పున్నూస్ (కమ్యూ), ఎ.పి. జైన్ (కాం), డా॥ రామ్‌సుభాగ్ సింగ్ (కాం), బి సి మల్లిక్ (పి.ఎస్.పి.) కాలిక్‌సింగ్ (కాం) ఈబిల్లుపై జరిగిన చర్చలో పాల్గొన్నారు. ఈ బిల్లుపై రేపు గూడా చర్చ జరుగుతుంది

నెహ్రూ అభిప్రాయానికి కెన్నడీ సమర్థన

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 16

కాంగో నుండి సమితి తప్పుకుంటే అక్కడి వ్యవహారాలు మరింత ఘోరంగా పరిణమిస్తాయన్న ప్రధాని నెహ్రూ అభిప్రాయంతో ప్రెసిడెంట్ కెన్నడీ అంగీకరించారు.

గతరాత్రి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రెసిడెంట్ కెన్నడీ నెహ్రూ అభిప్రాయం విజ్ఞతతోకూడుకొని ఉన్నదన్నారు. తాను ఈ అభిప్రాయాన్ని బలపరుస్తున్నామని సూచించారు. సమితికాంగోలో ఉండి దాని వ్యవహారాల చక్కబరచడమే శ్రేయస్కరమని అప్పుడే శాంతి ఏర్పడగలదని తెలిపారు

కాంగోలో శాంతి భద్రతల పరిపోషణకు ఇంతకన్నా ఉత్తమమైన ప్రత్యామ్నాయం మరొకటి లేదన్నారు వీరు.

సిమ్లాలో మరణాలు

సిమ్లా, ఫిబ్రవరి 16

అతి శీతలత్వం వల్ల సిమ్లా మరియు దాని పరిసరాలలో 11 గురు చనిపోయారు. మంచు అధికంగా కురుస్తుండడం వల్ల దానిబరువుకు ఇండ్లకప్పులు కూలి కొందరు మరణించారు.

మధ్యప్రదేశ్‌లో సంపూర్ణ ప్రశాంతత

జబల్‌పూర్, ఫిబ్రవరి 16

మతకల్లోలాలకు గురైన మధ్యప్రదేశ్ నగరములన్నిటిలో సంపూర్ణ ప్రశాంతత యేర్పడిందనిఅధికారికార్యాయిచటికందిన సమాచారము వల్ల తెలియుచున్నది.

జబల్‌పూర్, సాగర్, నార్సింగ్‌పూర్‌లందు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డా॥ కె. ఎన్. కట్జూ స్వయముగా పరిస్థితుల పరిశీలించి నిన్ననే యిచటికి తిరిగి వచ్చారు. ఈనగరాలన్నీ కల్లోలాలకు గురిఅయినవే. జబల్‌పూర్‌నుదర్శించి నిన్న సాగర్‌కు చేరిన ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎం. సి; దేశ్‌లెహ్రా ఒక ప్రకటన చేస్తూ కాంగ్రెస్ వాదులందరూ శాంతి నెలకొల్పుటకు యత్నించాలని అభ్యర్థించారు.

భారత దేశానికి ఎలిజబత్‌రాణి రాక

తనపర్యటనలో రెండవభాగాన్ని పూర్తి చేసుకోవడానికి

పనాగర్, ఫిబ్రవరి 16

పాకిస్తాన్‌లో 15 రోజుల సాటు పర్యటించిన పిమ్మట ఎలిజబత్‌రాణి నేటి మధ్యాహ్నం భారతదేశంలో తన పర్యటనలో రెండవ భాగాన్ని ప్రారంభించుటకు నేడువచ్చింది. ఎలిజబత్‌రాణి విమానం నేటి మధ్యాహ్నం 1-15 నిముషాలకు దక్కాకుండి పనాగర్ విమానాశ్రయంలో వాలింది.

గూడ్సుబండ్లు గ్రుద్దుకొనడంతో ముగ్గురికి గాయాలు

కాన్పూర్, ఫిబ్రవరి 16

ఝాన్సీలో నిలచిఉన్నఒక గూడ్సు బండికి వస్తూఉన్న ఎక్స్‌ప్రెస్ గూడ్సు బండి గ్రుద్దుకొనడంతో ముగ్గురురైల్వే ఉద్యోగులుస్వల్పగాయాలు తగిలినవి.

హిందుస్తాన్ షిప్‌యార్డ్ సాధించిన అభివృద్ధి

1959-60లో రూ.68,873లు నికరాదాయమని వెల్లడి.

హైదరాబాద్, ఫిబ్ర 16

విశాఖపట్నంలోని హిందూస్థాన్ షిప్‌యార్డుకు చెందిన నికర ఆదాయ-వ్యయాల దృష్ట్యా 1959-60 సంవత్సరములో రూ. 68,873 రూపాయలు నికరంగా లాభము వచ్చినట్లున్నా, అంతకుముందు రూ. 4764 లు నికరంగా నష్టము వచ్చినట్లున్నూ తెలుస్తున్నది.

1952 లో యీ సంస్థను నిర్మాణ లయిన మెసర్సు సింధియా స్టీం నావిగేషన్ కంపెనీ నుంచి భారత ప్రభుత్వము స్వాధీనము చేసుకొని నిర్వహిస్తున్నది. ఈ కంపెనికి చెందిన మూలధనము రూ. 5,59,67,000 లు.

ఇటీవల పత్రికా రచయితలబృందం షిప్‌యార్డుకువచ్చి జాతీయం చేయబడిన ఈ విస్తృత పారిశ్రామిక వ్యవస్థకు సంబంధించిన తాజా వివరాల (సమాచారాన్ని) ను అవగాహన చేసుకోవటం జరిగింది.

ఈ సంస్థకు చెందిన రెండవదశ అభివృద్ధి కార్యక్రమాలకు 8 మిలియన్‌ల రూపాయలు ఖర్చు అవుతాయని అంచనా వేయబడింది. వీనిలో విస్తరణతో పాటు 18 వందల అడుగుల వార్పును నిర్మిస్తూ సిబ్బందికి గృహ వసతి, సంక్షేమ సౌకర్యాలు కల్పించేదుకు కృషిజరుగుచున్నది.

జెట్టి వార్పువిస్తరణ 1961 మధ్యలో పూర్తి అవుతుందని భావించబడుచున్నది.

షిప్‌యార్డుకు సమీపంలో 'డాక్'ను నిర్మించడానికి ప్రభుత్వం 2.15 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. కాని ఈ కార్యక్రమం నిదేశీ దగ్విజయారకం దృష్ట్యా యేర్పడిన చిక్కుల వలన వాయిదా వేయటం జరిగింది. తృతీయ ప్రణాళికలో ఈ ప్రాజెక్టు చేర్చబడుతుందని ఆశించబడుచున్నది. దీని నిమిత్తం మొదట్లో ఖర్చుఅవుతుందని అంచనావేయబడ్డ ఖర్చుల మొత్తం సవరించబడుతుందని దానికి యిప్పుడు 2.80 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని తలంచబడుచున్నది. యిక్కడ జరుగుతున్న నిర్మాణ కార్యక్రమాలను బట్టి చూస్తే 355 ఇండ్లు సిబ్బంది నివసించేదుకు కట్టబడుతున్నాయి. 48 యిండ్లు సిబ్బంది, అధికారులు నివసించడానికి గృహ వసతికి గాను. యిక్కడ శిక్షణ పొందుతున్న వారికి ఉండేందుకు వసతిగృహం కల్పించబడుతుంది కాలనీలో మొత్తము 1599 యిండ్లు నిర్మింపబడుతాయని తెలుస్తున్నది.

కాలనీ ప్రాంతాలలోనీటివసతిని కల్పించుటకుయేర్పాట్లుచేయబడుతాయి

జెట్టీలో 550 అడుగుల పొడవు కలిగిన నాలుగుబర్తులు అమర్చబడతాయి. మైనర్ క్రాఫ్టుకొరకు చిన్నబర్తుకూడ ఏర్పాటుచేయబడుతుంది. ఇంకా 125 టన్నుల బలమయిన లిఫ్టు, హామర్ హెడ్ క్రేన్ కర్మాగారంలో నైలెకొల్పబడుతుంది. షిప్‌యార్డు 15 వేల నుంచి 20 వేల టన్నుల బరువుకలిగిన షిప్పులను నిర్మించే స్థాయికి రాగలదు. అభివృద్ధి కార్యక్రమమంతా పూర్తి అయిన తర్వాత షిప్‌యార్డులోజరిగే ప్రస్తుత సంవత్సరానికి ఉత్పత్తి 25 వేల సిడబ్ల్యు టి. నుంచి 40 వేల టన్నుల బరువుకలిగిన కార్‌గోషిప్పులు నవీన పద్ధతులలో నిర్మించబడుతాయి. 26 షిప్పులు మొదలయినవి ఇక్కడ తయారయినవి. అవి వివిధ సైజులకు చెందినవి. ప్రయాణికులకు ఉపయోగపడేవి, నడుకుల రవాణా నిమిత్తం వాడబడేవి. భారత నౌకాశాఖకు వానిలో యిక్కడ తయారయిన "పట్లు" ను ఉపయోగిస్తున్నారు. ఈ సంస్థలో 5,022 మంది ఉద్యోగులుపనిచేస్తున్నారు ఈవ్యాపారములో నిపుణులయిన వారిని నియమించాలనే సంకల్పంతో ఆప్రెంటిస్ షిప్ పథకాన్ని షిప్‌యార్డుసంస్థ ప్రారంభించింది. ప్రస్తుతం ఈస్కీము క్రింద 165 మందికి శిక్షణ యివ్వటం జరుగుచున్నది.

ప్రజాసంక్షేమ సాధనకు ప్రధాన అవసరాలు

శాసనసభ భవనాలకు ప్రారంభోత్సవంచేసూ ఉపరాష్ట్రపతి వివరణ

భువనేశ్వర్, ఫిబ్ర 16

ఒకే ప్రధాన ఆశయానికి ఒడంబడిన భిన్నపార్టీలుగలక్రమశిక్షణాయుతమైన వ్యవస్థ పార్టీల విధానాలు వేరయినా రాజ్యాంగబద్ధముగా సాంఘిక ఆర్థిక న్యాయాన్ని చేకూర్చడానికి కృషిచేయడం, సమర్థవంతమూ స్వచ్ఛమైన పరిపాలనా వ్యవస్థ నిజాయితీపరులైన నాయకులు మనదేశంలో ప్రజాస్వామ్య విజయానికి దోహదకారులు అవుతాయని ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ సూచించారు.

నేటి సాయంత్రం ఒరిస్సాశాసనసభ క్రొత్తభవనాలకు ప్రారంభోత్సవము చేస్తూ శ్రీ రాధాకృష్ణన్ భారత రాజ్యాంగ ముఖపాఠం సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ప్రజలకు కలుగచేస్తున్నదని రాజకీయ ప్రజాస్వామ్య విజయానికి మన దేశములో ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని త్వరిత గతిన సాధించవలసి ఉంటుందని తెలిపారు. ఆర్థిక అసమానత్వాల దూరంచేసి ఈ తరంవారికి సుఖశాంతులను అధికంగా కలుగచేయాలని ఉపరాష్ట్రపతిసూచించారు.

భారతదేశం తన విజయానికి పార్లమెంటరీ సిస్టమ్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నదని పద్ధతులలో భిన్నించినా ఆశయ సాధనకు అన్ని పార్టీలు ఏకఉమ్మడిగా కృషిచేయాలని శ్రీరాధాకృష్ణన్ అన్నారు. పార్టీ సిస్టమ్ ప్రభుత్వము విజయవంతంకావాలంటే అవి నీతికిలోనుగాని స్వచ్ఛమైనపరిపాలనా వ్యవస్థ పత్రికలకు స్వేచ్ఛ ఉండాలి. సమర్థమైన అధికారులు దేశభక్తిగల నాయకులు ఉంటేనే సంక్షేమ సాధన సాధ్యం కాగలదు.

ఢిల్లీలో అణుశక్తి కేంద్రం

న్యూఢిల్లీ, ఫిబ్ర 16

ఢిల్లీలో అణుశక్తి కేంద్రమును నిర్మించు విషయం ప్రభుత్వ పరిశీలనలో యుందని కేంద్ర విదేశీ వ్యవహారాల ఉపమంత్రిణి శ్రీమతి లక్ష్మీ మీనన్ నేడు రాజ్యసభలో శ్రీనవాబ్ సింగ్ చౌహాన్‌కు తెలియజేసింది.

ప్రభుత్వ సాంకేతిక పరీక్షల ఫలితాలు

హైదరాబాదు, ఫిబ్ర 16

1960 నవంబర్ మాసములో నిర్వహింపబడిన భారతీయ సంగీతం, కుట్టుపని, అల్లిక, దుస్తుల తయారి ఎంబ్రాయిడరీ (పాతనిబంధనలు) పరీక్షలందు ఉత్తీర్ణులైన అభ్యర్థుల నంబర్లు యీ క్రిందనియబడినవి:

భారతీయ సంగీతం లోవర్ అడిషనల్ ప్రాక్టికల్ పరీక్షలో

డిస్టింక్షన్‌తో ఉత్తీర్ణులైనవారు. రాజమండ్రి: 132 (వీ) అడిషనల్ ప్రాక్టికల్ పరీక్ష ప్రథమశ్రేణి మచిలీపట్టణం: 324 (వయో) ద్వితీయ శ్రేణి రాజమండ్రి: 152 (వయో)

లోవర్ గ్రేడ్

ప్రథమశ్రేణి నిల్: ద్వితీయశ్రేణి రాజమండ్రి: 125 (వయో) 140 వయో; విజయవాడ: 338 (గాత్ర) భీమవరం: 714 (గాత్ర); గుంటూరు (పురు) 387 (గాత్ర); గుంటూరు (స్త్రీ) 425 (వయో) 426 (గాత్ర)

హైయర్ గ్రేడ్

అడిషనల్ ప్రాక్టికల్ పరీక్ష ప్రథమ శ్రేణి నిల్. ద్వితీయ శ్రేణి విశాఖపట్నం 40 (వయో) మచిలీపట్నం 325 (వయో)

హైయర్ గ్రేడ్

ప్రథమ శ్రేణి నిల్; ద్వితీయ శ్రేణి విశాఖపట్నం: 40 (గాత్ర) 42 (వీ) రాజమండ్రి: 153(గాత్ర) విజయవాడ: 389 (గాత్ర) భీమవరం: ఎవరూ ఉత్తీర్ణులుకాలేదు. గుంటూరు (స్త్రీ) 428 (గాత్ర) కర్నూలు: ఎవరూ ఉత్తీర్ణులుకాలేదు.

కుట్టుపని, దుస్తుల తయారి లోవర్ గ్రేడ్

ప్రథమ శ్రేణి నిల్. ద్వితీయ శ్రేణి శ్రీకాకుళం ఎవరూ ఉత్తీర్ణులుకాలేదు. విశాఖపట్నం 85. రాజమండ్రి 134, 148, 149. గుంటూరు 437,439,440, 442,443,444,443. నెల్లూరు 511, 512,514. కర్నూలు స్త్రీ 594 అనంతపూరు: ఎవరూ ఉత్తీర్ణులుకాలేదు హైదరాబాదు. 693, 699.

హైదరాబాదు కార్పొరేషన్ శ్రద్ధాంజలి

యూనివర్సిటీ గ్రాంట్సుకమిషన్ మృతికి

హైదరాబాదు, ఫిబ్ర 16

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్‌మన్ డాక్టర్ వి. ఎస్. కృష్ణ అకాలమృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ తీర్మానాన్ని ఆమోదించింది.

కార్పొరేషన్ సభ్యులు రెండు నిముషాలు మౌనాన్ని పాటించి శ్రీకృష్ణ ఆత్మశాంతికి ప్రార్థనలు జరిపారు.

నేటి సమావేశానికి డిప్యూటి మేయర్ రామారావుడోకే అధ్యక్షత వహించారు.

హైయర్ గ్రేడు

ప్రథమ శ్రేణి నిల్. ద్వితీయ శ్రేణి విశాఖపట్నం: 108. రాజమండ్రి: 150 మచిలీపట్నం: 326. గుంటూరు (స్త్రీ) 455, 456, 457, 431, 461, 466. నెల్లూరు 515; కర్నూలు (స్త్రీ) 595 కడప: 680.

ఎంబ్రాయిడరీ లోవర్

ప్రథమ శ్రేణి గుంటూరు: 443 ద్వితీయ శ్రేణి విశాఖపట్నం: 109 రాజమండ్రి: 135, 149, 151, 185. విజయవాడ, ఏలూరు: ఎవరూ ఉత్తీర్ణులుకాలేదు. గుంటూరు: 444, 446, 448, 461, 462, 463 నెల్లూరు: 511; 512, 514. హైదరాబాదు: 697, 698

హైయర్ గ్రేడు

ప్రథమ శ్రేణి నిల్. ద్వితీయ శ్రేణి రాజమండ్రి 147,150. విజయవాడ 336. గుంటూరు 440, అనంతపూర్ 693. కడప 680.

మేరుపని లోవర్ గ్రేడు

(చొక్కాలు, శరీర దుస్తులు, కట్టింగులో ఉత్తీర్ణులైనవారు ప్రథమ శ్రేణి నిల్. ద్వితీయ శ్రేణి చిత్తూరు: 669 ఏలూరు: 820 శరీరదుస్తుల్లో మాత్రమే కర్నూలు: 560 (చొక్కాలు, శరీర దుస్తులు) 596 (శరీర దుస్తుల్లో మాత్రమే)

హైయర్ గ్రేడు

ప్రథమ శ్రేణి నిల్. ద్వితీయ శ్రేణి (చొక్కాలు శరీర దుస్తులు, కట్టింగులో ఉత్తీర్ణులైనవారు గుంటూరు: 428 రాజమండ్రి: 141(చొ) గుంటూరు: 424 (చొ) (శరీర దుస్తులు) 670 (శరీరదుస్తులు)

పాకిస్తాన్-చైనా సరిహద్దు చర్చలు

రాజ్యసభలో శ్రీమతి మీనన్ సమాధానం

కొత్తఢిల్లీ, ఫిబ్రవరి 16

చైనాతో పాకిస్తాన్ తన సరిహద్దు ఎల్లల నిర్ణయించుకోవడానికి చేస్తున్న ప్రయత్నంపై భారత ప్రభుత్వము కొన్ని వివరణలకోరగా వానికి పాకిస్తాన్ ఇంతవరకు సమాధానం ఇవ్వలేదని నేడు రాజ్యసభలోని దేశవ్యవహారాల ఉపమంత్రిణి శ్రీమతి లక్ష్మీ మీనన్ తెలిపింది.

పెండ్లిండ్లకు నూతన స్టాకు!

ఉలన్, రేయాన్, సిల్కులలో, సూటింగులకు, ఛాయిర్, బుష్‌షర్ట్‌లకు తగిన సైజులలో రడ్‌పీసులకు

ఆర్. పి. పర్మ

పత్తర్‌గట్టి — హైదరాబాద్. (A. A.)

కాంగోలో అంతర్యుద్ధ మాపుటకు చర్యలు

సమితి తీసికోవాలని

తటస్థ రాజ్యాల తీర్మానము

న్యూయార్కు, ఫిబ్రవరి 16

కాంగోలో అంతర్యుద్ధము నాపుటకు సమితిచర్యలుగైకొనవలెనని, అచటి నుండి బెల్జియం సైనికులను, యితర విదేశీసైనికులను బహిష్కరించాలని అభ్యర్థిస్తూ ఒక అత్యవసర తీర్మానమును ప్రధాన తటస్థ రాజ్యాలరాయబారులు నిన్న భద్రతాసంఘములో ప్రవేశపెట్టారని తెలిసింది దీనితర్వాత భారత రాయబారి శ్రీ సి. ఎస్. ఝా సూచించిన విధంగా కాంగోలో పార్లమెంటు అధికారముతో కూడిన ప్రభుత్వమును స్థాపించి పరిస్థితులను చక్కబరచాలను యింకో తీర్మానము కూడ ప్రవేశపెట్టబడగలదట. భారత రాయబార కార్యాలయంలో జరిగిన సమావేశంలో భారతదేశం, సంయుక్త అరబ్ రిపబ్లిక్, యుగోస్లావియా, ఇండోనీషియా, ఘానా, గినీ, మొరాక్కో, సిలోన్, మాలి, సైప్రస్ రాయాలోని పై నిర్ణయాలుచేశాయి అమెరికా తటస్థ రాజ్యాల తీర్మానాన్ని బలపరచి బెల్జియనులపై తగు ఒత్తిడిచేయగలదని సమావేశానంతరం ఒక ఆఫ్రో ఏషియాఆధారంవలన తెలిసింది

పురపాలకసంఘ బడ్జెట్ చర్చలు

హైదరాబాద్, ఫిబ్రవరి 16

1961-62 సంవత్సరపు రు. 1కోటి 30లక్షల బడ్జెట్ చర్చలనుకొనసాగించుటకు హైదరాబాద్ పురపాలక సంఘం నిన్న సాయంత్రం సమావేశమైంది. డిప్యూటి మేయర్ శ్రీ రామారావు దోకే సమావేశమున కధ్యక్షతవహించారు. పురపాలక సంఘ కాంగ్రెస్ పక్షవాయకుడు శ్రీ ఎమ్. ఆర్. శ్యాంరావు డ్రెయినేజి, ఆస్తి, వైద్యశుభ్రత, తదితర పన్నులను ప్రతిపాదించారు స్టాండింగ్ కమిటి ప్రతిపాదించిన వాటిలో న్యాయబద్ధమైన విషయాలను పురపాలక సంఘమామోదించాలని శ్రీశ్యాంరావు కోరారు.

శ్రీయుతులు కె. లక్ష్మీనారాయణ్ (స్వతంత్ర) జీవన్ ప్రసాద్, మిర్జాజమాల్ అహమద్ బేగ్, సుల్తాన్ సలాహుద్దీన్, దేవేందర్ గోపాలి చర్చల్లో పాల్గొన్నారు.

ఉత్పత్తిని పెంచుటకు శాస్త్రీయపద్ధతులు

అవలంబించుట అవసరమని

శ్రీ పాటిల్ అభిభాషణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16

భూమి అవసరాల విషయములో తగు శ్రద్ధవహించి, ఆహారోత్పత్తిని పెంచుటకు శాస్త్రీయ పద్ధతుల నవలంబించాలని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నిన్న ఇచ్చట భూమి, వ్యవసాయ శాస్త్రజ్ఞులను కోరారు. అఖిలభారతభూసార పరిశీలకచతుర్థవార్షికసమావేశమునారంభిస్తూవారు ఇంకా యిలాఅన్నారు

"ఇతర దేశాలందు సాధించబడిన అభివృద్ధులవల్ల మనము పాఠమునేర్చుకోకున్న అంతకన్న తెలివితక్కువ పని యింకోటిలేదు. శాస్త్ర విషయాలను సంపూర్ణంగా మనము వినియోగించుకోవాలి. భారత ప్రభుత్వము వ్యవసాయంలో, ప్రాథమిక పథకంలో శాస్త్రీయపద్ధతులనవలంబించుటకు అధిక శ్రద్ధవహించుచున్నది. ఆహారోత్పత్తి అధికతరం చేయుటకు తృతీయ ప్రణాళికా కాలంలో వాటిని అమలు పరచగలదు."

భూమిని అధికంగా సాగుచేయుట వలన భూసారం క్షీణించిందని, అందువల్లనే ఉత్పత్తి దెబ్బతిన్నదని, అట్టి భూసారమును తిరిగిచేర్చి దేశఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం తన పాత్రను క్రమంగా నిర్వహించునట్లుగా చేయు అవసరముందని శ్రీపాటిల్ చెప్పారు.

పశ్చిమ, ఆసియా దేశాలు నవీన శాస్త్రీయ పద్ధతులవల్ల ఆహారోత్పత్తిని అధికం చేయుచున్న విషయాలను ప్రస్తావించి భూసారమును రక్షించి శాస్త్రీయ పద్ధతుల నవలంబించినచో గొప్ప మేలుచేకూరగలవని ఆయన అన్నారు.

"భూసారమును పరీక్షించిననే ఎరువుల ఉపయోగ విషయంలో రైతులకు సలహాలివ్వ వీలౌతుంది. అట్టి పరీక్షల తర్వాత ప్రాంతీయభూసారపటాలను సిద్ధం చేయాలి. అలాచేసినవాటిని ఎరువుల ఉత్పత్తి సంపకం, వాడకంప్రణాళికలందు ఉపయోగించవచ్చు. ఈవిధముగా చేయబడిన పరీక్షలవలన యే నేలలో యెట్టిపైరును పండించవచ్చో కూడా తెలిబోగలదు.

గత 4 సంవత్సరాలలో దేశంలో నెలకొల్పబడిన 24 భూసార పరీక్షా ప్రయోగశాలలు యింత వరకు తగు ప్రగతిని సాధించాయి. అయితే ఇంత వరకు సాధించబడిన ప్రగతిమాత్రమే గొప్పదేశమైన మన భారత దేశమునకు సరిపోవునుకొనుట పొరపాటు. భూసార పరీక్షాపథకాన్ని ఎంత విస్తృతం చేసిన అంత లాభదాయకం కాగలదు. తద్వారా అధికోత్పత్తిని సులభంగా సాధించవచ్చు" అని శ్రీపాటిల్ అన్నారు.

శార్వరి సం॥ ఫాల్గుణ శు॥ విదియ ఉ. 7-13 తరువాత 4-40 వరకు. శా. 2-36 రా. 11-33 మొ: 1-3 వరకు (శాలివాహన శకము: 28-11-1882) 17-2-1961 శుక్రవారము

"భూపాలక విను పంచ మహాపాతక కరులు బతితు లక్కిడులం బ్రాణాపాయాంత ప్రతికృతి: జాపు దురత్యధిక పుణ్య పరతను బాయున్."

— భారతము (శాంతి)

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

1961 ఫిబ్రవరి 17

శుక్రవారము

రైల్వేశాఖ వార్షిక నివేదిక

ఈ సంవత్సరానికి సంబంధించిన రైల్వేశాఖ వార్షిక నివేదిక ప్రకటితమైనది. 1959-60 సంవత్సరములో జరిగిన అభివృద్ధిని యీ నివేదిక సమీక్షించుచున్నది. గడచిన సంవత్సరము అనగా 1959-60 సంవత్సరమున రైల్వే ప్రయాణాల సంఖ్య పూర్వపు సంవత్సరానికన్న అభివృద్ధి జెందినది. అటేవిధముగా రైల్వేలమీద సరకుల రవాణాగూడ గతసంవత్సరము పెరిగినదని యీ నివేదిక వెల్లడి చేయుచున్నది. ఇది గమనించదగిన విశేషము. రైల్వే ప్రయాణీకుల సంఖ్య మరియు సరకుల రవాణా పరిమితి అభివృద్ధి జెందుట వాంఛనీయమైన పరిణామము. సరియైన సౌకర్యాలు కల్పించినచో యింతకన్న యెక్కువగా రైల్వేలను ప్రజలు ఉపయోగించగలరని చెప్పవచ్చును.

రైల్వే ఉపయోగము గత సంవత్సరము పెరిగినమాట సత్యమే కాని దానితో పాటు రైల్వే పరిపాలనా వ్యయము కూడ పెరిగినదని యీ నివేదిక వెల్లడి చేయుచున్నది. ఈ పెరుగుదలకు కారణాలుగూడ చూపించబడినవి. బొగ్గుధరలో పెరుగుదల, కొన్ని సందర్భాలలో మేలిరకపు బొగ్గు సకాలములో సరఫరా గాకపోవుట, రైల్వే పరిపాలనఖర్చు పెరుగుదలకు ముఖ్యకారణాలని యీ నివేదికలో పేర్కొనబడినది. బొగ్గు, యినుము, పారిశ్రామికాభివృద్ధికి ప్రాణాధారములైన సరుకులు, అందుచేత బొగ్గు ఉత్పత్తిని అభివృద్ధి చేయవలసిన అవశ్యకత యిందువలన స్పష్టముగా కనుపించుచున్నది. గత సంవత్సరము రైల్వే సిబ్బందికి వేతనాల విషయములో యిచ్చిన సడుపాయాలు, రైల్వే ఉద్యోగులకు కల్పించిన సౌకర్యాలుగూడ యీ ఖర్చుకు కారణాలని చెప్పవచ్చును. ఈ సడుపాయాలు, యీ సౌకర్యాలు మిక్కిలి అవశ్యకమైనవని గూడ యీ సందర్భమున గుర్తించవలసి యుండును. సడుపాయాల అభివృద్ధితోపాటు రైల్వేశాఖ పరిపాలన యొక్క సమర్థతగూడ అభివృద్ధి చెంద వలసియుండును.

గడచిన సంవత్సరము రైల్వే ప్రమాదాలలో తగ్గుదల జరిగినదనియు, పెద్దప్రమాదాలుకలుగలేదనియు యీ నివేదికలో ఉద్ఘాటింపబడినది. భారీ ప్రమాదాలు గతసంవత్సరము యేమియును జరుగకపోయినప్పటికిని రైల్వే ప్రమాదాలు పూర్తిగా నివారింపబడలేదని కూడ యీ సందర్భమున మనము గమనించవలసి యుండును. రైల్వే ప్రమాదాల నివారణ విషయమై ప్రత్యేక శ్రద్ధను తీసికొనవలసిన అవసరము కలదు. రైల్వేల ఆలస్యాలుగూడ చాలమట్టుకు తగ్గినవని యీనివేదికలో ఉద్ఘాటింపబడినది. రైల్వే ఆలస్యాల నివారణలో కొంత అభివృద్ధి జరిగినప్పటికిని, యీ అభివృద్ధిసంతృప్తికరముగాలేదని చెప్పక తప్పదు. అందుచేత రైల్వేపరిపాలన సమర్థతను యింకను అభివృద్ధి చేయవలసిన అవశ్యకత యెంతయో కలదని నిస్సందేహముగా చెప్పవచ్చును. రైల్వే ప్రమాదాల పూర్తినివారణ, రైళ్ళు సకాలములో గమ్యస్థానములు చేరుటలోపరహితముగా జరిగినప్పుడే రైల్వేశాఖ పరిపాలన అభివృద్ధి చెందినదని చెప్పుటకు అవకాశముకలుగగలదు. గడచిన సంవత్సరము కొంత అభివృద్ధి జరిగినప్పటికిని, యింకను హెచ్చు అభివృద్ధికి అపారమైన అవకాశము కలదు. రైల్వే పరిపాలన యీవిషయమై యితోధికమైన శ్రద్ధ తీసికొనగలదని ఆశించుచున్నాము.

గత సంవత్సరము కొన్ని వంతెనల నిర్మాణము జరిగినది; కొన్ని బండ్లమీద రాత్రిపూట నిద్రపోవుటకు సదుపాయాలు కల్పించబడినవి; కొన్ని మూడవ తరగతి బండ్లలో విసనకర్రల సదుపాయము కల్పించబడినది; రైల్వేలలో నేరాలసంఖ్య కొంత తగ్గించబడినది; రైల్వేల అభివృద్ధికి కేటాయించిన మొత్తములు పూర్తిగా ఉపయోగించబడినవి. ఈ వార్షిక నివేదికలో పై విషయాలు పేర్కొనబడినవి. ఇందుకు రైల్వేశాఖను మేము అభినందించుచున్నాము ఈ సందర్భములో రైల్వేశాఖకు సంబంధించిన కొన్ని లోటులను గూడ పేర్కొనుట మా కర్తవ్యమని భావించుచున్నాము రైల్వే స్టేషన్లలో నీటి సదుపాయాలు సరిగాలేని నిదర్శనాలు మా దృష్టికి వచ్చినవి; భోజన సదుపాయము మిక్కిలి అసంతృప్తి కరముగానున్న నిదర్శనాలు మా అనుభవములోనికి వచ్చినవి; కొన్ని స్టేషన్లలో సీట్ల రిజర్వేషన్ విషయమై అవకతవకలు జరుగు దృష్టాంతములు మేము గమనించుట జరిగినది. అందుచేత యీ విధమైన లోపముల నివారణ విషయమై రైల్వేశాఖ ప్రత్యేకశ్రద్ధను తీసికొనవలసిన అవశ్యకత కలదని సూచించుట యీ సందర్భమున మాకర్తవ్యమైయున్నది. క్రొత్త రైల్వే లైనుల యేర్పాటును గూర్చి యీ నివేదికలో ప్రస్తావించుట జరిగినది. ఈ విషయమై దక్షిణదేశానికి చాల అన్యాయము జరిగినది. భవిష్యత్తులో యీ అన్యాయమును నివారించుటకు తగు చర్యలను దీసికొనవలసియుండును.

కొడవటంచలో దేవుని జాతర

హైదరాబాద్, ఫిబ్ర 16

వరంగల్ జిల్లా పర్కాల్ తాలూకా కొడవటంచ గ్రామానికి చెందిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి జాతర (తిరునాళ్ళ) యీనెల 22 నుండి వచ్చే నెల 5 వరకు జరుగుతుందని తెలుస్తున్నది.

అంతర్జాతీయ భద్రతా సంఘ చేంబర్ లో అల్లరి

ఇద్దరు ప్రెస్ ఫోటో గ్రాఫర్లతో సహా 21 మందికి గాయాలు

న్యూయార్క్, ఫిబ్రవరి 16

అంతర్ జాతీయ భద్రతాసంఘ చేంబర్‌లో నిన్న ఉదయం జరిగిన అల్లర్ల ఫలితముగా 19 గురు గార్డులతో సహా మొత్తం 21 మంది గాయపడ్డారు. కొందరు నీగ్రో ప్రదర్శకులు చేంబర్ లోనికి చొచ్చుకు రావడముతో అల్లరి చెలరేగింది. గాయపడిన మిగతా ముగ్గురిలో ఇద్దరు ప్రెస్‌ఫోటోగ్రాఫర్లు ఒక ప్రదర్శకుడు ఉన్నారు. సమితి పక్షాన ఎట్టిఅరెస్టులు జరుగలేదు. కాని అమెరికా పోలీసులుమాత్రం ముగ్గురు ప్రదర్శకులను సమితి భవనం బయటి వీధిలో నిర్బంధించారు.

రాష్ట్రస్థాయిలో చేతివృత్తి పరిశ్రమల అభివృద్ధి సంఘం

హైదరాబాదు, ఫిబ్ర 16

చేతివృత్తి పరిశ్రమల అభివృద్ధి సంస్థను నెలకొల్పేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. కార్పొరేషన్ ఏర్పాటు చేయుట ద్వారా చేతివృత్తుల ద్వారా తయారైన వస్తువుల విక్రయ వ్యవహారాలను విస్తరణ కార్యక్రమం నిర్వహించాలనే సంకల్పంతో ప్రభుత్వమున్నట్లు భావించ బడుచున్నది.

మహారాష్ట్రకు రు. 0.07 కోట్ల లోటు బడ్జెటు

ఒకకోటి ఆదాయమును

పెంచుటకు అధికపన్నులు

బొంబాయి, ఫిబ్రవరి 16

ఒక కోటి రూపాయల రెవిన్యూ ఆదాయము పెంచుటకు అధిక పన్నులను ప్రకటిస్తూ 1961-62 సంవత్సరమునకు రాష్ట్రబడ్జెటును మహారాష్ట్ర శాసనసభలో నిన్న రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ ఎస్. కె. వాంఖేడ్ ప్రవేశపెట్టారు. ఈబడ్జెటు ప్రకారము రెవిన్యూ ఆదాయము రు 110.62 కోట్లు, ఖర్చు రు. 110.69 కోట్లు ఉంది అంటే బడ్జెటులో రు. 0.07కోట్ల లోటు ఉందన్న మాట. ఆర్థికమంత్రి ప్రయాణీకుల పన్నులో 10 నుండి 15 శాతమువరకు అధికముగా ప్రకటించుటవలన రు. 60 లక్షల హెచ్చు ఆదాయము రాగలదు. కిరోసిన్‌పై అమ్మకపు పన్ను 8 శాతం విధించుటవల్ల, వేరుశనగపై 1 1/4 నుండి 2 శాతమువరకు అమ్మకము పన్ను పెంచుటవల్ల మరో రు 40 లక్షల ఆదాయము వస్తుంది.

దేశద్రోహ కుట్రకింద 8 గురి అరెస్టు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16

రాజధానిలో దేశద్రోహ కుట్ర కింద 8మందిని అరెస్టు చేసినట్లు గృహమంత్రి శ్రీ గోవింద్ వల్లభ్ పంత్ నిన్న రాజ్యసభలో శ్రీ నవాబ్ సింగ్ చౌహాన్ ప్రశ్నకు సమాధాన మిచ్చారు. వీరిలో నలుగురిని నేర నిరోధచట్టము క్రింద నిర్బంధించుటకు ఉత్తర్వు లివ్వబడినవని, వారిని ప్రస్తుతము న్యాయస్థానములో విచారించు తలంపులేదని, మిగత నలుగురి విషయమై పరిశోధన కొనసాగుచున్నదని శ్రీ పంత్ తెలిపారు.

తనకు తెలిసినంతవరకు ఈకుట్రలో కొందరు విదేశీ దౌత్యాలయాల వ్యక్తులుకూడ ఉన్నారని, అయితే వారు ఉన్నత పదవులందున్న వారు మాత్రము కారని, అట్టి నిబ్బంది ఉపసంహరింపబడిందని గృహమంత్రి చెప్పారు.

బోధన్‌లో టీచర్ల మహాసభ

ఏప్రిల్ ఆఖరులో

హైదరాబాద్, ఫిబ్ర 16

రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘ వార్షిక మహాసభ నిజామాబాదు జిల్లా బోధన్‌లో ఏప్రిల్ ఆఖరులో జరుగుతుంది. ఈ సందర్భంలో యేర్పాటైన సన్నాహసంఘం మహాసభ కార్యక్రమాలలో చర్చించుటకు యీ క్రింది అంశాలను పేర్కొన్నట్లు తెలుస్తున్నది. "నిర్బంధ ప్రాథమిక విద్య, దాని ఆచరణలో ఎదురయ్యే సమస్యలు" చర్చనీయాంశములుగా నిర్దేశించబడినవి.

విద్యావిషయక ఎగ్జిబిషన్ కూడ మహాసభ సందర్భంలో నిర్వహించబడుతుంది.

మిట్టదొడ్డి గ్రామపంచాయతి

మిట్టదొడ్డి, ఫిబ్రవరి 16

మిట్టదొడ్డి గ్రామములో తేది 11-2-1961 నాడు సర్‌పంచ్ ఎన్నికలు శ్రీయుత బి. డి. ఓ. సమితి జ్ఞానకు దుబ్బాకగారి అధ్యక్షతలో జరిగి యీ దిగువ వారు యేకగ్రీవముగా ఎన్నుకోబడిరి: శ్రీ జి. రాంచంద్రయ్యగుప్త అధ్యక్షులు. శ్రీ బి. బాలకిష్టయ్య ఉపాధ్యక్షులు.

శ్రీమతి సుచేతా కృపలానీ పారిశ్రామిక కేంద్రాలు సందర్శన

హైదరాబాదులో

హైదరాబాద్, ఫిబ్ర 16

హుస్సానీ ఆలంలోని హైదరాబాదు చేనేత పారిశ్రామిక కేంద్ర సహకార సంస్థకు చెందిన నమూనాల తయారీ కేంద్రాన్ని యీ నెల 18 న ఉత్తర ప్రదేశ్ ప్రణాళిక శాఖామంత్రిణి శ్రీమతి సుచేతా కృపలానీ రాష్ట్ర లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రభృతులు సందర్శించారు.

తర్వాత వారు బిద్రీ, హిమ్రూ కేంద్రాలను సందర్శించగా అక్కడ వాణిజ్య పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్, శ్రీ ఆర్. వి. రావు, డిప్యూటి డైరెక్టర్ యిక్కడ బిద్రి పరిశ్రమలో 61 మందికి హిమ్రూ పరిశ్రమలో వందమందికి ఉపాధి కల్పించబడిందనీ, యీ రెండుచోట్ల సాలుకు లక్షయాభై వేల రూపాయలు విలువగల సామగ్రి తయారవుతుందని వివరించారు.

శ్రీ సుచేతా యీ పరిశ్రమలలో సాగుతున్న కృషిని యిందు పనిచేస్తున్న నిపుణుల సామర్థ్యాన్ని ఆసక్తితో గమనించారు.

అనంతరం, నిర్మల్ పరిశ్రమను, ప్రభుత్వ గృహ పరిశ్రమలకు చెందిన వస్తు విక్రయ శాలను ఉత్తర ప్రదేశ్ హిందీ ప్రాన్తు విక్రయ శాలను ఆమె చూచారు.

ఆర్థికశాఖ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఫిబ్రవరి 17వ తేది మధ్యాహ్నం 1 గంటకు హైదరాబాదు నుండి బయలుదేరి సాయంత్రం 5 గంటలకు ఖమ్మం చేరుకుంటారు. 18వ ఉదయం 8 గంటలకు ఖమ్మం నుండి బయలుదేరి మధ్యాహ్నం 12 గంటలకు హైదరాబాదు చేరుకుంటారు.

తాళ్ళరేవు పంచాయత్ సమితి

తాళ్ళరేవు, ఫిబ్రవరి 16

తాళ్ళరేవు పంచాయతీ సమితిలోని దుగ్గుదుర్రు గ్రామములో సమితి ఆధ్వర్యమున నడుపబడు "బాల్‌వాడి" (శిశువిహార్) పాఠశాలకు పూర్తిగా గ్రామస్థుల విరాళములతో ఏర్పాటు చేయబడిన ప్రాథమిక పాఠశాల మీద విద్యార్థుల ఉచిత మధ్యాహ్న భోజన వసతి కేంద్రమునకు విద్యారహదార్ల శాఖా మాత్యులు డాక్టర్ శ్రీబలుసు ప్రభాకర పట్టాభి రామారావుగారు 10-2 61 తేది ఉదయము 10-00 గంటలకు ప్రారంభోత్సవము గావించిరి. తదనంతరము తాళ్ళరేవు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ రేమెళ్ళ తిరుపతిరావు ఎం. ఎల్. ఏ. గారి అధ్యక్షతన జరుపబడిన బహిరంగసభలో మంత్రిగారు దుగ్గుదుర్రు హరిజనులకు యిండ్ల స్థలములకు పట్టాల ప్రదానము చేసిరి. మంత్రిగారు హరిజనోద్ధరణకై ప్రభుత్వము చేయుచున్న కార్యకలాపములను వివరించి గ్రామస్థులు యేర్పాటు చేసిన ఉచిత మధ్యాహ్న వసతి నెంతయు శ్లాఘించిరి.

చాలాప్రతులను తీయడానికి ఉపయోగపడే కొత్తరకం కాగితాలు

కొత్తఢిల్లీ, ఫిబ్రవరి 16

టైప్‌రైటర్ల మీదకానీ ఇతర ఎలెక్ట్రానిక్ యంత్రాలమీదకానీ చాలా ప్రతులను తీయడానికి ఉపయోగపడే (ఫారములను) కాగితాలను లండన్‌లో ఇటీవల చూపించారు. టేప్‌లనూ, కార్డులనూ వినియోగించి పనిచేసే యంత్రాలలో ఇవి బాగా ఉపయోగపడుతవి. ఒక ఫారమునకూ ఇంకొకదానికి మధ్య కార్బన్ కాగితము ఉంటుంది. ఇవి మామూలు కార్బన్ కాగితాలు కావు నాలుగైదు (కాగితాల మీద) ప్రతులుపడేట్టు చేస్తయ్. టైపింగ్ రోలర్ మామూలుగా పని చేయడానికి అడ్డముకాదు ఈకార్బన్ కాగితము. అనేక వివరాల జాబితాల ప్రతులను అట్టిపెట్టవలసిన వాణిజ్య పారిశ్రామిక సంస్థలకు ఇవి చాలా ఉపయోగకరము.

కార్మిక సంఘాల నమోదు

హైదరాబాద్, ఫిబ్రవరి 16

ఉద్యోగుల ప్రభుత్వ భీమా కార్పొరేషను సిబ్బంది సంఘం (101 చిక్కడపల్లి, హైదరాబాదు) కార్మిక సంఘాల చట్టము క్రింద నమోదు చేయబడింది. ఈ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా శ్రీయుతులు ఎన్. సత్యనారాయణరెడ్డి, కె. ఆర్. సీనన్ గారలు వ్యవహరిస్తున్నారు.

సిగార్ ఉద్యోగులసంఘం (కేరాఫ్ కె.ఎన్.ప్రకాశ్ సైకిలుషాపు, గిర్నాతేపేట వరంగల్) కార్మిక సంఘాల చట్టము క్రింద నమోదు చేయబడింది. ఈ సంఘానికి శ్రీ ఎమ్. సత్యపతి అధ్యక్షుడుగా, శ్రీ ఎన్. రాజయ్య ప్రధాన కార్యదర్శిగా వున్నారు.

జిల్లా పరిషత్తు సమావేశం

వరంగల్, ఫిబ్ర 16

హనుమకొండలోని ప్రభుత్వ ప్రాథమిక విద్య శిక్షణ కేంద్రంలో యీ నెల 12 న జిల్లా పరిషత్తు అధ్యక్షులు కానున సభ్యులు శ్రీ ఇ. వెంకట్రామ నర్సయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో అభివృద్ధి శాఖ డిప్యూటి కమిషనర్ శ్రీ పి. వి. రత్నం సమావేశ ఉద్దేశ్యాలను వివరిస్తూ ప్రజాస్వామ్య వికేంద్రీకరణ పథకంలోని అంశాలను పేర్కొన్నారు.

ప్రణాళిక పథకాలను జయప్రదముగా అమలుచేయుటకు అధికారులు, అనధికారులు నిర్ణీత కాలాన్ని పాటించవలసిన అవసరాన్ని గురించి ఆయన విపులీకరించారు. జిల్లాకులకు సంబంధించిన ప్రణాళికలను రూపొందించటంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పెట్టుకొన్న పరిమితులను దృష్టిలో పెట్టుకొంటూ స్థానిక అవసరాలనుకూడ గమనించాలని డిప్యూటీ కమిషనర్ సలహాయిచ్చారు. భారత దేశపు సుస్థిరతను, ప్రజాస్వామ్యం యొక్క సంపూర్ణత్వములను గురించి ప్రస్తావించి సామాన్య మానవుడు సాంఘిక ఆర్థిక రంగాలలో పురోగమించాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రశంసనీయమైన కార్యకలాపాలను సాగించి నిశ్చయించిందన్నారాయన. జిల్లాకులకు సంబంధించిన ప్రణాళికలను తయారుచేసే సమితులు తమ కార్యక్రమాలను ప్రజలకు నివేదించే స్థితిలో ఉండాలి. ప్రతి జిల్లాకుకు దాని మూడవ దశలో దాదాపు 50 వేల రూపాయలు మంజూరు చేయబడతాయి ఈ మొత్తాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రణాళికలను తయారు చేయవలసిందని ఆయా జిల్లాకులకు చెందిన పంచాయతి సమితుల అధ్యక్షులను కోరటం తటస్థిస్తుందని కమీషనర్ శ్రీ రత్నం వివరించారు.

దేశ తృతీయ పంచవర్ష ప్రణాళిక యొక్క పరిమితులను ప్రస్తావిస్తూ యీ కాలంలో వ్యవసాయ రంగంలో 40 శాతం వృద్ధి ఉత్పత్తిలో 20 శాతం విద్యారంగంలో పురుషులు 97 శాతం స్త్రీలు 79 శాతం అభ్యున్నతిని సాధించాలని ఆశించబడుచున్నదని ఆయన పేర్కొన్నారు.

తృతీయ పంచవర్ష ప్రణాళికలో 8.5 లక్షలు యీ జిల్లా పారిశ్రామికాభివృద్ధికై కేటాయించటం జరిగిందని పరిశ్రమల వాణిజ్య శాఖల అసిస్టెంట్ డైరెక్టర్ చర్చల సమయంలో వెల్లడించారు. నిర్బంధ ప్రాథమిక విద్య పథకం అమలు దృష్ట్యా జిల్లాలో 2 వేల మంది ఉపాధ్యాయులు నియమించబడతారని జిల్లా విద్యాశాఖాధికారి సమావేశంలో ప్రకటించారు.

సమావేశ అధ్యక్షులు శ్రీ వెంకట్రామ నర్సయ్య చేసిన ప్రసంగంలో జిల్లా సాధించిన అభ్యున్నతిని పేర్కొంటూ ప్రజాస్వామ్య వికేంద్రీకరణ సూత్రాన్ని అమలు పరచుట ద్వారా అధికారుల అనధికారుల మధ్య కనపడే వ్యత్యాసాలు అంతరించాయన్నారు

నల్గొండ జిల్లా అభివృద్ధి పథకాలు

1961-62 సంవత్సరమునకు

రు. 87 లక్షల బడ్జెట్

ప్రతిపాదన

నల్గొండ, ఫిబ్ర 16

తాత్కాలిక అధ్యక్షులు శ్రీ టి. వి. సీతారామరావు అధ్యక్షతన నల్గొండ జిల్లా పరిషత్తు సమావేశము జరిగినపుడు 1961-62 సంవత్సరమునకు రు. 87 లక్షల బడ్జెటు ఆమోదింపబడినది. ఆహార ఉత్పత్తి, రోడ్ల నిర్మాణము, త్రాగు నీటి బావులు తవ్వుట, ఆరోగ్య సదుపాయాలను విస్తృతం చేయుట, తదితర గ్రామాభివృద్ధి కార్యక్రమాలను బడ్జెట్ ఉద్దేశించిందని శ్రీ సీతారామారావు చెప్పారు.

1961-62 బడ్జెట్ అంచనాల ప్రకారం ఆదాయమొత్తం రు. 37.28 లక్షలుంది. తలపెట్టిన ఖర్చు రు. 35.37 లక్షలు. అనగా మొత్తము పై రు. 1. 91 లక్షల మిగులు బడ్జెట్ ప్రతిపాదింపబడింది.

సెకండరీ విద్యను విస్తృతం చేయుటకు రు. 14.62 లక్షలు వ్యయించతలపెట్టనైనది. గ్రామ ప్రాంతాలందు రోడ్లనిర్మాణమునకు రు. 8 92 లక్షలు బడ్జెట్‌లో ప్రత్యేకింపబడినవి.

హరిజనులు, వెనకబడిన తరగతుల అభివృద్ధికై రు. 4 78 లక్షలను ఖర్చు చేయుటకు జిల్లా పరిషత్ నిర్ణయించింది. గ్రామీణ వైద్య సౌకర్యాలకు రు. 8600 ప్రత్యేకింపబడినవి.

బడ్జెట్ చర్చలను ప్రారంభిస్తూ ప్రణాళికా పథకములో పేర్కొనబడిన పరిమితుల నంటుకొనుటకు అధికారులు, అనధికారులు కృషి చేయాలని శ్రీ డి. వెంకటేశ్వరరావు ఎమ్. పి. కోరారు. జిల్లా ద్వితీయ ప్రణాళికలో అట్టివి జరుగకుండా జాగ్రత్త పడాలని ఆయన కాంక్షించారు.

ప్రభుత్వ శ్వేతపత్రం ప్రజలను మెప్పించజాలదు

తెలంగాణా ప్రాంతీయ సంఘాధ్యక్షుని ప్రకటన

హైదరాబాదు, ఫిబ్ర 16

తెలంగాణా అభివృద్ధినిగూర్చి ప్రభుత్వంచే విడుదల చేయబడిన శ్వేతపత్రం తెలంగాణా ప్రజలను మెప్పించజాలదని తెలంగాణా ప్రాంతీయ సంఘాధ్యక్షులు శ్రీ కె. అచ్యుతరెడ్డి నేడిచట అన్నారు.

ప్రభుత్వం తెలంగాణ ప్రాంతమును ఉపలక్ష్యం చేయుచున్నదని యీతకు ముందు ఆరోపించిన శ్రీ అచ్యుతరెడ్డి, శ్వేత పత్రవిడుదలా నంతరం పైవిధంగా చెప్పారు.

నేడు సమావేశముకానున్న ప్రాంతీయ సంఘం శ్వేతపత్రమును పరిశీలించుటకు ఒకఉపసంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు శ్రీ అచ్యుతరెడ్డి తెలిపారు.

తెలంగాణా సెక్యూరిటీలను గూర్చి ప్రస్తావిస్తూ అవి ఆంధ్ర ప్రాంతమునకై ఉపయోగింప బడలేదనుటతో తానేకేభవించుటలేదని, ప్రభుత్వం యింతవరకే వాటిని ద్రవ్యరూపంలోకి మార్చుకొని రిజర్వుబ్యాంకు నుండి దాదాపు రు. 18కోట్లు ఓవర్‌డ్రాఫ్టు చేసిందని యీ మొత్తాన్ని సరిచేయుటకు బడ్జెట్‌లో ఎట్టి బిల్లూ కల్పించబడలేదని శ్రీ అచ్యుతరెడ్డి చెప్పారు. తెలంగాణా సెక్యూరిటీలను వినియోగించుకోలేదని ప్రభుత్వం తెలంగాణా ప్రజలను ఒప్పించగలదా? అని శ్రీ అచ్యుతరెడ్డి ప్రశ్నించారు. ప్రతి సంవత్సరం ఓవర్‌డ్రాఫ్టు హెచ్చుచున్నదని యీ విషయం కేంద్ర ఆర్థిక మంత్రిచే రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలోకి తేబడిందని కూడా ఆయన అన్నారు.

ఈ సెక్యూరిటీలను ముట్టుకుండా ఓవర్‌డ్రాఫ్ట్ చేసినడబ్బును 2 లేక 3 సంవత్సరాల్లో భర్తీ చేయుటకు ప్రభుత్వం బడ్జెట్‌లో బిలుకల్పించాలని శ్రీ రెడ్డి సూచించారు.

తెలంగాణా ఖర్చునందలి రు. 9.2 కోట్ల మిగులు ఎక్సైజు, రెవిన్యూ, యితర పన్నులవలన అని ప్రభుత్వం వాదించుటను రెడ్డిగారంగీకరించలేదు. ఇంతకు క్రితమెన్నోసార్లు రు. 6కోట్లు మాత్రమే వసూలు కానట్లు ప్రభుత్వం ప్రకటించిందని, వసూలు కాని పద్దులన్నీ యింతవరకు వసూలు చేయబడలేదని అన్ని విషయాలను ప్రజలకు నచ్చచెప్పుటకాక సంఘాన్ని నిర్మించాలని రెడ్డి గారు సూచించారు.

తెలంగాణా ప్రాంతమునకు ప్రత్యేకించబడిన ఉద్యోగాలకు తెలంగాణలో అభ్యర్థులు లభించనందున ఆంధ్ర ప్రాంతంవారిని నియమించినందుకు ఆశ్చర్యమును ప్రకటిస్తూ యీ ప్రాంతములోని విద్యావంతులు విద్యరాని నిరుద్యోగులు రోజు రోజుకు పెరుగుచున్నారని చెప్పారు. ప్రభుత్వమునకు తెలంగాణా ప్రాంతమునవ్యక్తులు ఎందుకు లభించలేదో తన కర్థం కావటం లేదని ఆయనన్నారు.

ఈ విషయంలో నిష్పాక్షపరిశీలన జరిపించాలని, కొన్ని ముఖ్యపదవులకు తెలంగాణా వారిని నియమించాలని శ్రీ అచ్యుతరెడ్డి కోరారు

జిల్లా పరిషత్ సభ్యులుగా యీ సమావేశంలో పాల్గొన్న లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ సహాయతాపనులను ప్రస్తావించి ఆంధ్రలోవలె తెలంగాణాలో కూడ భూమిశిస్తు మాఫీచేయుటకు ప్రభుత్వం నిర్ణయించిందని ప్రకటించారు.

జిల్లా యందలి ఆహార పరిస్థితులను గూర్చి మా

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

శనివారం ఫిబ్రవరి 18

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 విజయవాణి వలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 బృంద గానం, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి (విజయవాడనుండి కిలే), 1-30 లలిత్ సంగీత్, 1-50 తె-వా, 2-00 తుమ్రీ, దాద్రా, 2-10 ఉ-వా, 2-20 శాస్త్రీయసంగీత్, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 బాలానందం, 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6.00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 "నగరవాణి," 7-00 తె-వా, 7-15 ఘజల్, 7-30 ప్రసంగము (విజయవాడనుండి కిలే), 7-40 ప్రసంగము (ఉర్దూ), 7-50 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8-00 ఇమేజరీ, మెటఫర్ (ప్రసంగం) 8-10 విరామ సంగీతం, 8-15 జె. ఎం. డొమింగో, 8-30 రేడియో వార్తా చిత్రము (ఢిల్లీనుండి కిలే), 8-40 విరామ సంగీతం, 8-45 రామకృష్ణ పరమహంస (ప్రసంగము), 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీ నుండి కిలే), 11-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె. 8-45 ప్రసార సమాప్తి.

80.68 మీ (3720 కిలోసై)

మ॥ 2-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 వయొలిన్, 2-20 హైదరాబాద్ ఎ వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

3-45 హైదరాబాద్ ఎ వలె, 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 7-40 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్, 7-50 హైదరాబాద్ ఎ వలె, 9-15 విద్యావంతులు (నాటిక), 9-30 హైదరాబాద్ ఎ వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 హరి త్యాగ శంకరరామ నరసింహశాస్త్రి, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాదునుండి కిలే), 1.00 "వనితావాణి," 1-30 లలిత సంగీతం, 1-50 తె-వా, 2-00 బొమ్మరిల్లు, 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 భారతశిల్పి, 7-40 ఫిల్మ్ సంగీతం, 8-00 హరిత్యాగ శంకరరామ నరసింహశాస్త్రి, 8-30 రేడియో వార్తా చిత్రము (ఢిల్లీనుండి కిలే), 8-40 లలిత్ సంగీతం, 9-00 ఆం-వా, 9-15 నాటిక (హైదరాబాదు నుండి కిలే), 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము, (ఢిల్లీనుండి కిలే) 11-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సూర్యగ్రహణవేళ కురుక్షేత్రంలో 4 లక్షలమంది స్నానాలు

కురుక్షేత్రి, ఫిబ్రవరి 16

సూర్యగ్రహణవేళ నిన్న కురుక్షేత్రంలో 4 లక్షలకుపైన తీర్థయాత్రికులు కమల సరస్సులోని పవిత్ర స్నానాలుచేశారు.

ముదిరాజ్ కార్యకర్తల సమావేశ నిర్ణయాలు

హైదరాబాదు, ఫిబ్ర 16

ముస్లింజంగ్ పూల్ వద్ద యీనెల 14న శాసన సభ్యుడు శ్రీ కె. ఎస్. నారాయణ్ అధ్యక్షతన జరిగిన ముదిరాజ్ కార్యకర్తల సమావేశంలో వచ్చే మే నెలలో జరుగనున్న అఖిల భారత ముదిరాజ్‌ల సమ్మేళనం గురించి చర్చలు జరిగాయి.

సమావేశం హైదరాబాదు కార్పొరేషన్ మాజీమేయర్ శ్రీ కె. కృష్ణస్వామి అందచేసిన సంక్షిప్త నివేదికలో ముదిరాజ్ సమైక్య సంస్థగురించి దాని యొక్క కార్యకలాపాలను వివరిస్తూ జరుగనున్న సమ్మేళనం ఆశయాలను ముచ్చటించారు.

అఖిలభారత ముదిరాజ్ సంస్థ కార్యదర్శి శ్రీ కె. ఎస్. రావు మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలనకు కుల, వర్గరహిత సమాజ నిర్మాణానికి కృషిచేయాలని వెనుకబడ్డ జాతులకుచెందినసంస్థలకు విజ్ఞప్తి చేశారు.

సమ్మేళనం యేర్పాటుచేసే తలంపు నకుసమావేశఅధ్యక్షులు శ్రీనారాయణ్ స్వాగతంచెబుతూఉపన్యసించారు.

తర్వాత సమ్మేళనం యేర్పాట్లు చూడటానికి 8 మంది సభ్యులతో కూడిన ఒకసన్నాహసంఘం నెలకొల్పబడింది. గోషామహాల్ లో కలవవర్తకులు శ్రీ ఎస్. పోచయ్య అధ్యక్షతన యీనెల 19 న తిరిగి సమావేశం కావడానికి సమావేశంలో నిర్ణయం తీసుకోబడింది.

మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులకు పార్టీ చిహ్నం

ఖమ్మం జిల్లా కాంగ్రెసు అభ్యర్థన

ఖమ్మం, ఫిబ్ర 16

స్థానిక మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులు పోటీ చేయడానికి కాంగ్రెసు పార్టీచిహ్నాన్ని కేటాయించ వలసిందని ప్రదేశ్ కాంగ్రెసు సంఘాన్ని ఖమ్మంజిల్లా కాంగ్రెస్ సభ్యులు అభ్యర్థించారు.

శ్రీ సిద్దారెడ్డి అధ్యక్షతన యీ మధ్య యిక్కడ జరిగిన జిల్లా కాంగ్రెసు సంఘ సర్వసభ్య సమావేశంలో జిల్లా కాంగ్రెసు సంఘ ఆదేశాలకు వ్యతిరేకంగా పంచాయతీ సమితికి, గ్రామ పంచాయతీలకు యిటీవల జరిగిన ఎన్నికలలో శాసన సభ్యుడు శ్రీ బొమ్మకంటి సత్యనారాయణరావు పనిచేసినందుకు ఆయన చర్యలను విమర్శిస్తూ సమావేశంలో సభ్యులు మరో తీర్మానం చేశారు.

రాష్ట్రముఖ్య మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, విద్యా మంత్రి శ్రీ ఎస్. బి. వి. పట్టాభిరామారావు కాంగ్రెసు సంస్థ శాసనాలకు భిన్నముగా వ్యవహరించే విద్యార్థుల మహాసభలో పాల్గొన్నందుకు సభ్యులు తమ అసంతృప్తిని తెలుపుతూ సమావేశంలో ఇంకొక తీర్మానం చేయబడింది.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి సమావేశములో ప్రసంగిస్తూ ఖమ్మం జిల్లాలోని 72 గ్రామపంచాయతీలకు జరిగినఎన్నికలలో 56 పంచాయతీలుకాంగ్రెస్‌కు వశమయ్యాయని వెల్లడించారు.

శ్రీ జలగం వెంగళరావు సంక్షిప్తంగా పంచాయతీ ఎన్నికలను గురించి వివరించి జిల్లాపరిషత్తుద్వారా జరుగుతున్న కృషిపట్ల తమ సంతృప్తిని ప్రకటించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణలో కాంగ్రెసువాదులు సమైక్యతతో సహకరించి తోడ్పడ్డందుకు వారిని ఆయన అభినందించారు.

తర్వాత శ్రీ హీరాలాల్ మోరియా, శ్రీ కోట పున్నయ్య, శ్రీ లక్ష్మీనరసయ్య, శ్రీ కందిమల్ల వెంకటరామారావు, శ్రీ వెల్లంపల్లి రామచంద్రయ్య, శ్రీ పెండ్యాల సత్యనారాయణరావు, శ్రీ పానుగంటి పిచ్చయ్య ప్రభృతులు, యింకా తదితర ప్రముఖ కార్యకర్తలు సమావేశంలో ప్రసంగించారు.

అనంతరం జిల్లాకాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ టి. వెంకటప్పయ్య సాధారణ సభ్యులు ఆమోదించిన సమగ్ర నివేదికను అందచేశారు.

ఎయిర్ మార్షల్ సిద్దికీ మహమూద్

హైదరాబాద్, ఫిబ్రవరి 16

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ వైమానిక ప్రధాని ఎయిర్ మార్షల్ ఎం. సిద్దికీ మహమూద్ నిన్న హైదరాబాదునుంచి బయలుదేరి వెళ్ళారు. ఆయన నిన్న నగరానికి వచ్చారు. ఇక్కడ గడిపిన స్వల్ప కాలంలో ఆయన సాలార్‌జంగ్ మ్యూజియమునూ, చార్‌మినార్, మక్కామసీదు, నిర్మల పారిశ్రామిక సంస్థనూ సందర్శించారు. మ్యూజియంలోని అపూర్వ వస్తు విశేషాలవట్ల ఆయన అత్యంతఆసక్తిప్రదర్శించారు. ట్రిమల్ ఘిరీలోని వైమానికదళ ఆఫీసర్ల వసతిగృహంలో ఆయనకు విందు ఇచ్చారు. హైదరాబాదు నుండి బయలు దేరడానికి ముందు ఆయన ఇక్కడ వైమానికదళ కేంద్రంలోని రవాణాశిక్షణశాఖను సందర్శించారు.

జిల్లా ఇంటర్ స్కూల్స్ టోర్నమెంట్

నిజామాబాద్, ఫిబ్రవరి 16

జిల్లా ఇంటర్‌స్కూల్స్ టోర్నమెంటు నిజామాబాద్‌లో ఫిబ్రవరి 8న జిల్లాపరిషత్తు అధ్యక్షులైన శ్రీ హన్మంతరెడ్డిగారు ప్రారంభోత్సవము చేసిరి. ఐదురోజులు ఈ పోటీలు జరుగబడినవి.

6వ ఫిబ్రవరిన మల్టిపర్ పజ్ హైస్కూల్ ఆవరణలో జిల్లాఇంటర్ స్కూల్ టోర్నమెంటు ఆధ్వర్యమున బహిరంగసభ జరిగినది. పైసభకు జిల్లాసెషన్ జడ్జి శ్రీచలపతిరావుగారు అధ్యక్షత వహించిరి. మరియు బహుమతులు పంచిపెట్టిరి. హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనయ్యద్ యాకుబ్‌గారు స్వాగతము ఇచ్చిరి. టోర్నమెంట్ కార్యక్రమము శ్రీ అబ్దుల్ ఖాదర్‌గారు చదివిరి. శ్రీ పి. యస్. యన్. మూర్తి (ఇన్‌చార్జి డి. ఇ. ఓ.) గారు కృతజ్ఞతలు తెలిపిరి. జాతీయ గీతముతో సభ ముగిసినది.

గత జనవరివరకు 1370 శక్తిమాన్ ట్రక్కుల నిర్మాణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16

1931 జనవరి మాసాంతమువరకు 1370 శక్తిమాన్ ట్రక్కులు పూర్తిగా నిర్మింపబడినాయని టార్గెట్ ప్రకారం మిగత ట్రక్కులు నిర్మింపబడుచున్నాయని రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ నిన్న రాజ్యసభలో శ్రీదయాభాయి పటేల్‌కు తెలిపారు. ఇంత వరకు నిర్మాణములో 87 శాతము పరిమితి అందుకోబడినదని, అన్నీ పూర్తి చేయబడిన శాతము 49.2 అవుతుందని, 1959-60 సంవత్సరమున ఖర్చులు కాంపోజిట్ బాడీలకు రు. 87,828.84, లోహపు బాడీలకు రు. 87,863.81 అయినాయని కూడ ఆయన చెప్పారు.

మహిళా కళాశాల వార్షికోత్సవం

హైదరాబాద్, ఫిబ్ర 16

సుల్తాన్ బజారులోని ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన మహిళా కళాశాల వార్షికోత్సవానికి ప్రొఫెసర్ శ్రీ వి. కె. గోఖాలే అధ్యక్షత వహిస్తూ ఆంగ్లభాషయొక్క ప్రాముఖ్యతను గురించి ప్రసంగించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా॥ ఎస్. శ్రీదేవి అతిథులకు స్వాగతం చెప్పి సంస్థ సాధించిన అభివృద్ధిని వివరించి ప్రస్తుతం 16 వందల మంది యిక్కడ విద్య నభ్యసిస్తున్నారని సాంఘిక సేవా సమితి నిర్వహించబడుచున్నదని, విద్యార్థినులు, అధ్యాపకులు దీనిలో ప్రతినిధులుగా వుండి కృషిచేస్తున్నారన్నారు. విద్యా సంస్థకు చెందిన ఉద్యోగుల బిడ్డల కొరకు ఒక పాఠశాల నిర్వహించబడుచున్నదని ఆమె చెప్పారు. శ్రీమతి శారదా గోఖాలే బహుమతి ప్రదానం చేశారు. కుమారి జి మైథిలీ రావు (కాలేజి యూనియన్ అధ్యక్షురాలు) సభికులకు స్వాగతం చెప్పారు. కార్యదర్శిని కుమారి డి. సురేఖ రావు వందన సమర్పణచేశారు.

సాంఘిక సంక్షేమ దినోత్సవం

హైదరాబాద్, ఫిబ్ర 16

భారత సాంఘిక సేవ మహాసభ యాజమాన్యాన సాంఘిక సంక్షేమ దినోత్సవాన్ని యీనెల 20 సాయంత్రం రెడ్‌హిల్స్‌లోని ఐ. సి. ఎస్. డబ్ల్యు కార్యాలయంలో జరుగుతుంది. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిణి శ్రీమతి మాసూమా బేగం ముఖ్య అతిథిగా ఉత్సవంలో పాల్గొంటారు.

ఉత్సవంలో, తృతీయ పంచవర్ష ప్రణాళిక దృష్ట్యా సాంఘిక సేవకులు సాంఘిక సంక్షేమ కార్యక్రమాలలో తీసుకొనే పాత్రనుగురించి ప్రసంగాలు జరుగుతాయి. అనంతరం డా॥ తహార్ ఖురేషీ దర్శకత్వంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి.

నిజామాబాదులో శ్రీ ఎ. సీతారాం నిరాహారదీక్ష

నిజామాబాదు, ఫిబ్ర 16

నిజామాబాదు బీడి మజ్దూర్ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. సీతారాం ఈ నెల 1 నుండి నిరాహారదీక్ష బూనినాడు. ఈ క్రిందిడిమాండ్లను ప్రభుత్వము ఎంతమట్టుకు అంగీకరించదో అంతవరకు నిరశనదీక్షను జరుపగలమని తెలిపినాడు.

ప్రభుత్వం కనీస వేతనము కమిటీ సూచనల ననుసరించి కార్మికుల కూలీలు మరియు వేతనము పెంచవలెను. బీడి ఫ్యాక్టరీల (పూల్ చంద గిరిరాజ్; నథ్‌మల్ బంకట్‌లాల్, పాయి బీడీ వర్క్స్, యింజన్ మార్కు, హిమ్మత్ లాల్, సట్‌వర్ బీడివర్క్స్)లో పనిచేయు కార్మికులపట్ల ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును అమలు జరుపవలయును. ప్రసూతి సెలవుల సౌకర్యము కల్గించవలయును. బీడి పరిశ్రమ మరియు వాటిలో పనిచేయు కార్మికులగూర్చి ప్రత్యేక చట్టము మద్రాసు రాష్ట్రంలో మాదిరిగా యీ రాష్ట్రంలో గూడ అమలు పెట్టవలయును. కార్మికుల వేతనముల కేసులు రెండు సంవత్సరములనుండి కోర్టులో పెండింగ్ వుంచబడినవి వాటిపై చర్య తీసుకొనవలయును. ఫ్యాక్టరీస్ చట్టప్రకారం జిల్లా అధికారి కార్మికులకు కావల్సిననదుపాయములు కలుగచేయుటలేదు. జిల్లా అధికారిపై మరియు పై విషయములపై ప్రభుత్వం తగు చర్య తీసుకొనవలయును.

వాణిజ్య వ్యాపారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మానగంజ్-హైదరాబాదు
ఫోన్ నెం. 4412

హైదరాబాద్, ఫిబ్రవరి 16

(క్వింటల్ ధరలు)

నానకరాంలు	53-00 55-00
గర్కలు	48-00 51-00
పొలక్కులు	52-00 55-00
24 నంబర్లు	62-00 66-00
బంగారుతీగెలు	65-00 68-20
గుజ్జులు	54 00 55.50
గొట్టెలియ్యం	48-00 50-00
కుసుమలియ్యం	58-00 59-00
జొడ్డులియ్యం	51-00 53-00
వెంబర్లు కో॥	54.00 58-00
సాంబర్లు	64-00 69-00
కొత్తసాంబర్లు	58-00 64-00
నూకలు	32-00 41-00
వరంగల్ సాం. పా॥	74-00 74-50
బన్సి గోధుమలు	54-00 59-00
కుస్మలు	52-00 54-00
కందుబు పెద్దవి	39 00 40-50
కందుబు చిన్నవి	32 00 33-00
మునుములు	52 00 54-00
పెసలు	44-00 45-00
తెల్లం కో॥	28-00 34 00
పెసర్లు కో॥	50-00 53-50
తొన్నలు	37 50 39.00
జొన్నలు	31-00 32-00
మిరపకాయలు	100.00 140-00
పసుపు	85 00 97-00
ఉల్లిగడ్డ కో॥	14-00 18.00
చింతపండు కో॥	50-00 75-00
నల్ల పుట్టలు	80-50 82-00
తెల్లనువ్వులు	125-00 143-00
సద్దలు	40-00 42.00
పెద్ద కందిపప్పు	54.00 56-00
చిన్న కందిపప్పు	48-00 50-00
శెనగపప్పు	55-00 57-00
పెసరపప్పు	66-00 68-00
మినుపపప్పు	69.00 71-00
ఆముదాలు	63-00 63-75
లంకపిండి	39-75 40-00
ఇలాతిదాన చి॥ కి॥	75.00 81-00
యెర్రనువ్వులు	120-00 122-00
యెర్ర బొబ్బర్లు	49-75 52-00
అల్లం	45-00 55-00
యెల్లిగడ్డ	35-00 50-00
పల్కునూనె	195-75
ధనియాలు	82 00 85-00
పల్లికాయలు	64-000-006
శర్కరతిగోధుమలు	
లంకపప్పులు	39-00
యెర్రగోధుమలు	42-00 43-00

SYLVEX
P.V.C. INSULATED WIRES

వి.ఐ.ఆర్ & సి.టి.ఎస్.
సిల్‌వెక్స్ కేబుల్ కంపెనీ
బొంబాయివారిచే తయారు చేయబడినవి.
సోల్ ఏజంట్లు
New India Trading Corporation
Kerwala Building
Lohar Chawl
BOMBAY-2.

12 వ సంయుక్త వారము
ఎ. వి. ఎమ్స్
బింద్యా
ప్రభాత్
హైదరాబాద్
అలంకార్
సికింద్రాబాద్
3 ఆటలు: 2-45, 6-15, 9-30.
—కర్నాటక్ ఫిలిమ్స్ విడుదల.
[Bahar.]

8 వ సంయుక్త వారము
ఆర్. ఆర్. పిక్చర్స్:
ఇంటికి దీపం ఇల్లాలే
(తెలుగు)
డా॥ ఎన్. టి. రామారావు,
వి. సరోజ, జగ్గయ్య,
ఇ. వి. సరోజ, రేలంగి, గిరిజ.
సాగర్ అజంతా
హైదరాబాద్ సికింద్రాబాద్
3 ఆటలు: 2-15, 6-00, 9-30.
రామా-వరంగల్
(Trupix) —విజయ విడుదల.

ప్రకటన

ఆంధ్ర ప్రదేశ్ - సమాజాభివృద్ధి కార్యక్రమం- ముఖ్య సేవికల నియామకం- దరఖాస్తులకు పిలుపు

దిగువ ఉదహరించిన ప్రాంతాల ప్రకారము 90 శాతాన్కాలిక ముఖ్య సేవికల పదవులకు అభ్యర్థినులనుండి 1961 మార్చి 25 వరకు దరఖాస్తులు కోరబడుతున్నాయి:-

ప్రాంతం పేరు	బహిరంగ పోటీ	వెనుకబడిన తరగతులు	షెడ్యూల్డు కులాలు, తెగలు	మొత్తం
కోస్తా ప్రాంతం:				
శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలు.	14	11	5	30
మధ్యతీర ప్రాంతం:-				
నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురంజిల్లాలు.	9	8	3	20
తెలంగాణా ప్రాంతం:-				
హైదరాబాదు, మెదక్, మహబూబ్‌నగరం, నల్గొండ, నిజామాబాద్, ఖమ్మం, వరంగల్, కరీంనగరం, ఆదిలాబాదు జిల్లాలు.	18	16	6	40

తెలంగాణా జిల్లాలలోని బ్లాకులలో ముఖ్య సేవికల పదవులకు 15 సంవత్సరాలకు తక్కువగాకుండా తెలంగాణా జిల్లాలలో నివసించిన వారు మాత్రమే దరఖాస్తులు పెట్టుకోవాలి.

సూచన:- షెడ్యూల్డు కులాలు, తెగలు లేక వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థినులు తగినంత మంది లేనియెడల ఆ ఖాళీలు ఇతరులను ఎన్నుకోవటం ద్వారా భర్తీచేయబడును. పైకులాలకు చెందినవారు యోగ్యత అధికత్వతనుబట్టి బహిరంగ పోటీ ద్వారా నియామకానికి కూడా అర్హులే. అంత మాత్రంచేత వారికి కేటాయించిన పదవుల సంఖ్య ఏ మాత్రం మారబోదు.

యోగ్యతలు:- అభ్యర్థినులు క్రింద పేర్కొన్న యోగ్యతలు కలిగి వుండాలి. పరిగణింపబడిన విశ్వవిద్యాలయ పట్టభద్రులైగానీ లేక ఇంటర్ పరీక్షలో ఉత్తీర్ణులైగానీ వుండి, సాంఘిక సేవలో కనీసం మూడేండ్ల అనుభవం వుండాలి. తెలంగాణా ప్రాంతంలో మూడేండ్లు సాంఘిక సేవానుభవం వున్న మెట్రిక్యులేట్లు దరఖాస్తు పెట్టుకోవచ్చు. అయితే గ్రాడ్యుయేట్లు, ఇంటర్‌లో ఉత్తీర్ణులయినవారు తగినంతమంది లేకపోతేనే మెట్రిక్యులేట్ల విషయం పరిశీలించబడుతుంది.

శిక్షణపొంది మునిసిపల్, జిల్లా పరిషత్తు లేక గుర్తింపబడిన ఎయిడెడ్ పాఠశాలల్లో కనీసం మూడు సంవత్సరాలనుంచి సెకండరీ గ్రేడు ఉపాధ్యాయినులుగా పనిచేస్తూ, సాంఘిక సేవపట్ల అభిలాష గలవారు కూడా దరఖాస్తులు పెట్టుకోవచ్చు.

వయస్సు:- 1961 జూలై 1వ తేదికి 21 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాలకు మించకుండా వుండాలి.

జీతం:- రు. 100-5-140-7½-200. మామూలు భత్యాలు అదనం.

దరఖాస్తులు సంపూర్ణంగాను, సక్రమంగానువున్న అభ్యర్థినులను సెలెక్షన్ కమిటీముందు ఇంటర్వ్యూ నిమిత్తమై పిలుస్తారు. ఇంటర్వ్యూ ఎక్కడ, ఎప్పుడు జరిగేదీ తర్వాత ప్రకటించబడ గలదు. ఇంటర్వ్యూకు స్వంత ఖర్చులతో హాజరవవలసి వుంటుంది.

ఎన్నిక అయిన అభ్యర్థినులు 10 నెల నెలపాటు ప్రత్యేక శిక్షణ పొందవలసి వుంది. ఈ కాలంలో నెలకు రు. 100ల చొప్పున స్టైపెండు ఇస్తారు. శిక్షణ ముగిసిన తదుపరి కనీసం మూడు సంవత్సరాలయినా ప్రభుత్వ సర్వీసులో పనిచేస్తానని అభ్యర్థినులు ముందుగానే ఒక హామీ వ్రాసివ్వటానికి తయారవ్వాలి కూడా.

దిగువ పేర్కొన్న వివరాలను సవివరంగా తెలియజేస్తూ, దరఖాస్తులు అభ్యర్థినుల స్వదస్తూరితో నింపాలి.

1. పూర్తి పేరు:
2. తండ్రి పేరు:
3. ప్రస్తుత చిరునామా:
4. శాశ్వత చిరునామా:
5. పుట్టిన తేది, స్థలం:
   (-తాసీల్దారు నుండి పొందిన నేటివిటీ సర్టిఫికెట్‌ను పొందువరచాలి.)
6. అభ్యర్థిని యొక్క తెగ పేరు:
   (-షెడ్యూల్డు కులాలు, తెగలు లేక వెనుకబడిన తరగతులకు చెందితే-)
7. సాంఘిక సేవలోని అనుభవం గురించి పూర్తి వివరాలు:
8. క్రిందచూపిన విధంగా 15వ యేటనుండి చదివిన తరగతి పేరు, ఎక్కడ, ఏ సంవత్సరం చదివిందీ:

పూర్తి చిరునామాతో పాఠశాల లేక కళాశాల పేరు (1)	ప్రవేశించిన తేది (2)	ముగిసిన తేది (3)	ఉత్తీర్ణమైన పరీక్షలు (4)

9. గడచిన ఐదు సంవత్సరాలలో యేడాది కంటె పైన గడిపిన స్థలం యొక్క చిరునామా.

ఫలానా తేది నుండి	వరకు	నివాస స్థలం అంటే గ్రామం, పోలీసు స్టేషన్, జిల్లా లేక ఇంటి నెంబరు, వీధి, రోడ్డు గురించిన పూర్తి చిరునామా.

10. ఇంతకుముందు ఎక్కడయినా ఉద్యోగం చేసినట్లయితే, వివరాలు.

చేసిన పదవి పేరు	ఎప్పటి నుంచి	ఎంత వరకు	కార్యాలయం లేక సంస్థ పూర్తి చిరునామా

"XLVI- మిస్‌లేనియస్-యం-మిస్‌లేనియస్"- అనే పద్దుకు పదయినా ప్రభుత్వ ట్రెజరీలోగాని, స్టేట్ బ్యాంక్‌లోగాని రూ. 5ల రుసుం చెల్లించి, ఆ చలానాను దరఖాస్తుతో జతపరచి పంపాలి. షెడ్యూల్డు కులాలు, తెగలు లేక వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థినులు రుసుం చెల్లించనక్కరలేదు. అయితే వీరు ఆ తెగలకు చెందినట్లు, తాసీల్దారు లేక డిప్యూటీ తాసీల్దారు హోదాకు తక్కువగాని రెవెన్యూ అధికారినుంచి ఒక సర్టిఫికెట్‌ను (-ఆఫీసు సీలుతో సహా-) పొంది, దరఖాస్తుతోపాటు పొందుపరచాలి. దరఖాస్తులు 'ప్రభుత్వ సహాయ కార్యదర్శి, ప్రణాళికలు- స్థానిక పరిపాలనాశాఖ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్'-అన్న చిరునామాకు పంపాలి.

వయస్సు, విద్యాయోగ్యతలను తెలిపే సర్టిఫికెట్ల నకలు కాపీలను మాత్రమే జతపర్చాలి. తెలంగాణా అభ్యర్థినులు, ముల్కీ సర్టిఫికెట్ నకలు పంపాలి.

బి. పి. ఆర్. విఠల్,
ప్రభుత్వ ఉపకార్యదర్శి.

ఆ అద్భుత ఆనందం
కొత్త టాయిలెట్ సబ్బు
మాయ నుంచి
వచ్చే మీగడ నురుగువల్ల
మీ చర్మానికి
పత్రమృదుత్వం పుష్పశోభ
లభిస్తాయి.
MAYA
స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి.

4 వ సంయుక్త వారము
పంచదీప్ చిత్రా వారి
ఆంచల్
నటీనటులు:
అశోక్ కుమార్,
నిరూపరాయ్, నంబా,
లలితా పావర్,
నిర్మాత, దర్శకుడు
వసంత్ జోగ్లేకర్
మ్యూజిక్:
సి. రామచంద్ర
రాయల్
హైదరాబాదు.
మనోహర్
సికింద్రాబాదు.
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
మరియు విజయటాకీస్—లాతూర్.
—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

19 వ సంయుక్త వారము
విఠల్ ప్రొడక్షన్స్ వారి
కనకదుర్గ పూజా మహిమ
విజయలక్ష్మి-అమీర్‌పేట్.
నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30
8 వ వారము: తీరందాజ్ 2 వ వారం సిటీ భారత్ టాకీస్
సిర్పూర్. రాయచూర్. మహబూబ్‌నగర్.
మరియు హనుమాన్ బాగ్
—పూర్ణా విడుదల.

10 వ సంయుక్త వారము!
ఎన్. ఎ. టి. వారి
సీతారామ కళ్యాణమ్
(తెలుగు)
కమల్ రాజేశ్వర్
హైదరాబాద్ సికింద్రాబాద్
3 ఆటలు: 2-00, 5-45, 9-30.
మరియు
రాజరాజేశ్వరి- వరంగల్
సుందర్ - ఖమ్మం
అశోక్ - నిజామాబాద్
ఈస్టుఇండియా విడుదల.
(Trupix)

2 వ వారము
రాజశ్రీ ప్రొడక్షన్స్:
శాంతి నివాసమ్
నాగేశ్వరావు, రాజసులోచన, రేలంగి.
జగత్ టాకీస్
సైదాబాదు.
నేడు 3 ఆటలు: 2-30, 6-0, 9-30

కిటికీలాట నేటిరాత్రి

శ్రీరాం పిక్చర్స్ వారి

భక్త

అంబరీష్

(తెలుగు)

తారాగణం: ఎస్. వి. రంగారావు శ్రీరంజని, కాంతారావు.

చిత్రా- సికింద్రాబాద్.

డు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

—మహేశ్వరీ పిక్చర్స్ విడుదల.

ప్రకటన

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క సబ్సిడరీ

(ప్రత్యేక చట్టము క్రింద ఇండియాలో ఇన్‌కార్పొరేట్ చేయబడినది సభ్యుల జవాబుదారి పరిమితమై యున్నది.)

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్ మేనేజిమెంటు వారు తమ బ్రాంచీ కార్యాలయమును పర్భనీ జిల్లాలోని పాతూర్ నందు

17-2-1961 శుక్రవారము (నేడు)

తెరువబడుచున్నదని తెలుపుటకు సంతసించుచున్నారు.

11 వ సంయుక్త వారము

అన్నపూర్ణా వారి

వెలుగునీడలు

దీపక్-హైద్రాబాద్.

ఆటలు: 2-15, 6-00 9-30. గం॥

తరువాతి మార్పు: సెలెక్టు-బొల్లారం.

(Nima) —నవయుగ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

ప్రభాత్ ఫిలిమ్స్:

ఏక్ ఫూల్ - చార్ కాంటే

తా॥ సునీల్‌దత్, వహీదారెహమాన్, ధుమల్; డేవిడ్, రషీద్‌ఖాన్ & జానీవాకర్.

లిబర్టి బషీర్‌బాగ్ | ప్రకాష్ మంగళ్‌హాట్. | ప్యారడైజ్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9.30.

ఆటల సమయములలో ఉన్నత తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

(Nima) —శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

నేడు 2-15 నుండి ప్రారంభం

కుటుంబముల వారు తప్పక చూడవలసిన కథావస్తువు.

రాజ్యం పిక్చర్సు: దాసి (కొత్త కాపీ)

చాలా రీలులు తర్వాత తిరిగి వెండి తెర నలంకరించు చున్నది.

తా: ఎన్. టి. రామారావు, లక్ష్మీరాజ్యం, ఎస్. వి. రంగారావు, రేలంగి, శివరావు. సూర్యకాంతం.

మినర్వా-సికింద్రాబాదు.

ఆటలు: 2-15, 6-00 మరియు 9-30 గం॥

(Nima) —ఉదయశ్రీ విడుదల.

Edited [illegible] published by N. Narotham Reddy [illegible] Prakash Publication Ltd the for Golkonda Printing Press Hyderabad (A. P.)

1961-62 రైల్వే బడ్జెట్ ప్రతిపాదనలు

అమెరికాచే 50 మిలియన్ల డాలర్ల సహాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16

(రైల్వేబడ్జెట్ ప్రతిపాదనలలోని మరికొన్ని వివరాలు ఈదిగువ ఇవ్వబడుతున్నాయి, సం॥)

రైల్వే బోర్డు ఆధ్వర్యం క్రింద పని చేస్తున్న కేంద్ర వ్యవస్థ నిర్వహించిన సమూనా సర్వేను బట్టి; టికెట్టు లేకుండా ప్రయాణం చేసేవారి సంఖ్యలో చెప్పుకోతగినంత తగ్గుదలలేదని తేలింది దీనిని నిర్మూలించడానికి తమ సహకారం అందజేయవలసిందని రైల్వే మంత్రి పార్లమెంటు సభ్యులకూ, ప్రజలకూ నేడు విజ్ఞప్తి చేశారు.

కొత్తరైలుయిములకు సంబంధించిన పరిస్థితిలో వాస్తవికమయిన మెరుగుదల కనిపించింది. 1959 - 60 లో అందిన కొత్త రైలు ములసంఖ్య 4389 6. 1958 - 59 లో ఆ సంఖ్య 464,071. అయితే రైలుయిముల విలువ మాత్రం ఇంకా ఎక్కువగానే అంటే సాలుకు రు. 4 కోట్లవరకూ వుంది.

రైల్వేలకు ఇంధనము

బొగ్గు ధర పెరగడంవల్ల ఈరీత్యా రైల్వేలకి ఖర్చు ఎక్కువ యింది. తక్కువ రకపు బొగ్గు సప్లయికావడం వల్ల పరిస్థితి మరింత తీవ్రం అయింది. సరుకు నాణ్యం చూడడం కోసం తనిఖీ కూడా చేయించాల్సివచ్చింది. ప్రభుత్వ రంగంలో వున్న బొగ్గు గనులలో ఈ కాండ ప్రారంభించారు రైల్వేలకి మంచిరకం బొగ్గు సప్లయి అయేందుకు ఉక్కు, గనులు, ఇంధన వ్యవహారాల మంత్రిత్వ శాఖతో సంప్రదింపులు జరిగాయి. ఇంధనము పొదుపుగా వాడేందుకు తగు చర్యలు తీసుకున్నారు.

విదేశీ సహాయం

మన రైల్వేల అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు కిందటి జూలైలో 70 మిలియన్ డాలర్లు ఋణము ఇచ్చింది. అంతకుముందు ఇచ్చిన 50 మిలియన్ డాలర్లు కాకా ఇది అదనం. అమెరికావారి అభివృద్ధి ఋణనిధి 50 మిలియన్ డాలర్ల ఋణం ఇవ్వడానికి అంగీకరించారు. ఇందులో అంతకు ముందు ఇచ్చిన 10 మిలియన్ డాలర్ల ఋణం కూడా వుంది.

స్వయంపోషకత్వం

ఇంజన్‌లూ, బోగీలూ వగయిరా సామగ్రి ఇతోధికముగా దేశములో తయారించాలనే విధానం వల్ల రెండో పంచవర్షాలకాలో రైల్వేలకి రీత్యా అంజాయించిన రు. 425 కోట్ల విదేశీ మారకపు ద్రవ్యం మొత్తం రు. 332 కోట్లకి తగ్గించ గలిగారు. మూడో ప్రణాళికలో రైల్వేలకు కావలసిన విదేశ మారక ద్రవ్యం సుమారు రు 166 కోట్లు మాత్రం వుంటుందని అంచనా. జరుగుతున్న సంవత్సరంలో ఎలక్ట్రిక్ సిగ్నల్ పరికరాలతోనవో అనేకమైన కొత్త రైల్వేపరికరాలు దేశంలో తయారించడం ప్రారంభం అయింది.

దేశంలో రైలింజన్‌లఉత్పత్తి

జరుగుతున్న సంవత్సరంలోనూవచ్చే ఏడూ కూడా చిత్తరంజన్ కర్మాగారంలో 164 రైలింజన్‌లు తయారవుతాయని అంచనా. ఎలక్ట్రిక్ ఇంజన్లు సాలుకు 60 వరకూ ఉత్పత్తి చేసే శక్తి యీ కర్మాగారానికి ఏర్పడుతోంది. ఈ ఇంజన్‌లకి అయ్యే యంత్రాలు పూర్తిగా ఇక్కడే తయారు చేస్తారని రైల్వే మంత్రి వెల్లడించారు. చివరికి కావలసిన ఎలక్ట్రిక్ సామగ్రి భోపాలులో ఏర్పడిన హెచ్ ఎలక్ట్రికల్ తయారు చేస్తున్నారు. 1961-62లో చిత్తరంజన్ 20 ఎలక్ట్రిక్ రైలింజన్‌లు ఉత్పత్తి చేస్తుందని అంచనా. 1959 - 60 లో చెల్కో 105 ఇంజన్లు బట్వాడా చేయగలిగింది. జరుగుతున్న సంవత్సరంలో 100 ఇంజన్‌లూ 1961 మే 31 లోగా, అంటే ప్రభుత్వము యీ కంపెనీతో చేస్తున్న 13 సంవత్సరాల ఒప్పందం ముగిసేలోగా మరొక 25 ఇంజన్‌లూ కూడా చెల్కో అందజేయగలదని ఆశాభావం. 1961 జూన్ 1 వ తేదీ నుంచి 1966 మార్చి 31 వ తేదీలోగా చెల్కో 225 మీటర్ గేజి ఇంజన్‌లు సప్లయి చేయడానికి ఆర్డర్లు చేశారు మూడోప్రణాళికాకాలంలో మీటర్ గేజి మీద ఇంతకన్న ఎక్కువ సంఖ్య బొగ్గు ఇంజన్‌లు ఉండవని అంచనా. ఈ రైలింజన్‌ల ధర 1 కి రు. 3,80,750. 1958-60 కాలానికి మధ్యవర్తి నిర్ణయించిన ధరకన్నా ఇది తక్కువే.

పెరంబూరు రైలుపెట్టెల ఫ్యాక్టరీ

1959-60లో 448 బోగీలుతయారు చేసింది. ఇప్పుడు యీ కర్మాగారంలో రానురాను రెండో షిఫ్టుమీద పని గూడా సాగుతోంది. అందువల్ల 1960-61 లో 620 బోగీలు, 1961-62 లో 650 బోగీలు తయారవుతాయని అంచనా. 1962 మధ్యకాలానికి ఫ్యాక్టరీలో ఏర్పడే యంత్రాల రీత్యా ఫ్యాక్టరీ కేవలం ఒక షిఫ్టు మీదనే పని చేసినా సాలుకు 400 బోగీలు తయారించే శక్తి కలుగుతుందని అంచనా. మూడోప్రణాళికా కాలంలో మూడవ తరగతి మీటర్ గేజి పెట్టెలు, మోటారు వాన్లూ, పార్సిలు వేన్లూ, ఇంకా రకరకాల రైలుపెట్టెలు యీ కర్మాగారం తయారు చేయగలదని ఆశాభావం.

డీసెల్ ఇంజన్‌లు ప్రభుత్వ రంగములో తయారు చేస్తారనీ, ఇందుకు కావలసిన యంత్రాగారం వివరాలూ విచారణలో వున్నవనీ, శ్రీ జగజీవన్ రాం వెల్లడి చేశారు. దేశంలోవాగన్ల తయారీ క్రమంగా హెచ్చుతోంది ఇరుకుగాను కొత్త కొత్త కంపెనీలు ఏర్పడుతున్నాయి. 1961 - 62 లో విశేషం వాగన్‌ల కొనుగోలులోనుండి అనేక కంపెనీల నుంచి పోటీ ధరలకి ప్రభుత్వం టెండర్లు తెప్పించగలగడం.

రైల్వే వాగన్‌ల ఎగుమతి

వాగన్‌లు, బోగీలు మొదలయిన రైలుపెట్టెల ఎగుమతి చురుకుగాసాగే స్థితి వచ్చింది. పాకిస్తాన్ రైల్వే, అర్జెంటైనా రైల్వేలు, పెరంబూరు రైలుపెట్టెల విషయములో కోరిన టెండర్‌లకి మనం చూపిన ధర పాకిస్తాన్‌కి అన్నింటికన్న తక్కువగా ఉన్నటు తేలింది. అర్జెంటైనా విషయములో అతితక్కువ ధరకన్నా ఆ తరువాతిధర మనటెండర్‌లలో చూపించే

రైల్వేకర్మాగారాల్లో ఉత్పత్తి

ఈ కార్ఖానాలలో ఉత్పత్తి గురించి అనేక చర్యలు తీసుకున్నారు. సిబ్బంది శిక్షణకీ, పనివర్ధతి పరిశోధించడానికి ఎంతపనిజరిగింది అంచనావేయడానికి ప్రధానమైన కార్ఖానాలలో ఏర్పాటు చేశారు. పెరంబూరు ఫ్యాక్టరీలో ఒక సెక్షనులో నిరుడు కార్మికుల్ని ప్రోత్సహించేందుకు ప్రవేశపెట్టిన ఒక పథకం ఇతర సెక్షన్లకీ, దేశంలో మరికొన్ని కార్ఖానాలకీ వర్తింప జేస్తున్నారు.

పరిశోధన- ప్రమాణాల సంస్థ

ఈ సంస్థ దేశంలో అనేక మందికి సలహాదారుగా పనిచేస్తోంది రైల్వే సామగ్రివాడే అనేక మంది యీ సంస్థ ప్రమాణీకరించిన ప్రత్యేక వాగను మొదలైనవి వాడుకున్నారు.

భోస్లా కమిటీ సిఫార్సు ప్రకారం వంతెనలు, వరదలూ, అజ్మాయిషీ చూడడానికి ప్రభుత్వం ఒక కార్యాలయాన్ని స్థాపించారు. వీరి పరిశోధన చాలా ఉపయోగిస్తుంది.

8,6 0 అశ్వశక్తి గల డి. సి. ఎలక్ట్రిక్ ఇంజన్ ఒకటి యీ దేశములో తయారు చేయడం ఒక విశేషం. చిత్తరంజన్‌లో ఇలాటివి పది తయారీలో వున్నాయి

మరో విశేషం "సూరి ప్రసారం" ఆధారముగా పశ్చిమ జర్మనీలో ఏడు డీసెల్ ఇంజన్లు తయారవుతూ వుండడం. జర్మనీలో యీ రకపు మొట్ట మొదటి ఇంజను ఒక నెల రోజులు తృప్తికరముగా పనిచేసినట్లు ఋజువు కాగానే అదియీదేశానికి పంపుతారు.

ఎగుమతి వ్యాపారంలో రాయితీలు

ఈయేడు మరొక 18 ఎగుమతివస్తువుల విషయములో రవాణా రాయితీలు ఇచ్చారు. ఎగుమతులు ప్రోత్సహించడానికి ఇలా రాయితీలుఇస్తున్న వస్తువుల సంఖ్య ఇప్పుడు 88 వరకూ పెరిగింది.

వాడకందార్లకు సౌకర్యాలు

1959 - 60 లో ప్రవేశపెట్టినకొత్త రైళ్ళు 192 ఇవి కాక 124 రైళ్ళ ప్రయాణాలు పొడిగించారు. జరుగుతున్న సంవత్సరములో 1960 డిసెంబర్ 1 వ తేదీవరకూ 76 కొత్త రైళ్ళు ప్రవేశ పెట్టారు. 56 రైళ్ళ ప్రయాణాలు పొడుగించారు. ఇందువల్ల ప్రాడ్ గేజ్‌మీద రోజుకి హెచ్చింపు 4,620 ప్రయాణీకుల మైళ్ళు, మీటర్ గేజ్‌మీద 1,701.

మరో రెండు జనతా రైలుబళ్లను ప్రవేశపెట్టారనీ, ఇప్పుడునడుస్తున్న జనతా రైలుబళ్ళ ప్రయాణమార్గాన్నిపెంచారనీ, లేదా వాటిని మరింత తరుచుగా నడుపుతున్నారనీ మంత్రి చెప్పారు. మూడవ తరగతిలో పడక సౌకర్యాలుగల మూడంతస్థులరయిలు పెట్టెలను మీటరుగేజిలో కూడా సుమారు 350 కిలో మీటర్‌ల దూరం ప్రయాణం చేసే రైలు బళ్ళకు తగిలిస్తున్నారని ఆయన తెలియజేశారు.

మొదటి తరగతి రైలు పెట్టెలలో అదనముగామరికొన్నిపంకాలుఅమర్చవలసిందని రైల్వేలకు ఉత్తర్వు లివ్వబడ్డాయన్నారు మంత్రి. ద్వితీయ పరిణామిక మొదటి నాలుగు సంవత్సరాలలోనూ 779 స్టేషన్లలో విద్యుద్దీప సౌకర్యాలు కల్పించారు. జరుగుతున్న సంవత్సరములో దాదాపు మరో 380 స్టేషన్లకు విద్యుద్దీప సౌకర్యం కల్పించగలతని అంచనా. రైల్వే వాడకందార్లకు అదనముగా కల్పిస్తున్న సౌకర్యాలను గురించికూడా రైల్వేమంత్రి ప్రస్తావించారు.

ప్రమాదాలు

నిరుడు జూలైలో మధురకు సమీపాన జరిగిన ప్రమాదంతప్ప సమీక్షా కాలంలో పెద్దప్రమాదమేమీ జరగలేదని రైల్వేమంత్రి అన్నారు. రైలు బండి కప్పుపై కూర్చుని కొంతమంది ప్రయాణం చేసినందున, అప్రమాదం సంభవించింది. వీలైనంతవరకూ, చిన్న ప్రమాదాలు సయితం జరగకుండా చూసేందుకు కట్టుదిట్టంగాకృషిజరుగుతుందని ఆయన అన్నారు.

జీవన వ్యయప్రమాణం, ప్రజల తలసరి ఆదాయాలలో పెరుగుదల దృష్ట్యా రైలుప్రమాదాలు జరిగినప్పుడు యివ్వబడే నష్టపరిహారపు గరిష్ఠ పరిమితిని రు. 1 వేలనుంచి రు. 20 వేలకు పెంచేందుకు త్వరలోనే ఒక శాసనం ప్రవేశపెట్టబడుతుంది.

ఉపాహార సౌకర్యాలు

ప్రభుత్వశాఖలద్వారా ఉపాహార సౌకర్యకల్పన పథకం మరికొన్ని స్టేషన్లకూ, మరికొన్ని రైలుబళ్ళకూ విస్తృతం చేయబడుతోంది వీటిఏర్పాటులో కనిపిస్తున్న లోటునికరం 1958 59లో రు. 11లక్షలు కాగా, 1959-60లో దాదాపు రు. 4 లక్షలకు తగ్గింది 1960-61లో కూడా అంతేలోటు వుంటుందని అంచనా.

అనధికారసంప్రదింపుల సంఘాలు

రైల్వే వాడకందార్లకు సౌకర్యాలు పెంపొందించడంలో రైల్వేలకు అమూల్యమైన సహాయంఅందజేస్తున్న వివిధ అనధికార సంఘాలకు మంత్రి ధన్యవాదాలు చెప్పారు.

అవినీతి నిర్మూలన

రైల్వేఉద్యోగులలో అవినీతి సమస్యను గురించి ప్రస్తావించి, 1959-60 లో 1199 కేసులను నికరపరిచారనీ, 1292 కేసులలోక్రమశిక్షణచర్య తీసుకున్నారనీ మంత్రి తెలియజేశారు. కొన్ని అవకతవకలు చేసినందుకు మూడు ప్రయివేట్ వ్యాపారసంస్థలను గర్హితసంస్థలుగా పేర్కొన్నారు. సొమ్ముకాజేయడానికి అవకాశంవున్న చోట్ల మెరుపుదాడులు నిర్వహించి అట్టి అవినీతి మార్గాలను నిరోధించడంలో పర్యవేక్షణ వ్యవస్థ ప్రత్యేక శ్రద్ధవహిస్తోంది.

రైల్వే రక్షణదళం

రాష్ట్ర పోలీసుదళాలతోసన్నిహిత సంబంధాలేర్పాటు చేసుకోవడం ద్వారా రైల్వేలలో భద్రతను కాపాడడానికీ, రైలుప్రయాణాలు సురక్షితంగా సాగేటట్లు చూడడానికీ ప్రత్యేకశ్రద్ధ వహించబడుతోందనీ రైల్వేమంత్రి చెప్పారు. పైతరగతి రైలుపెట్టెలలోనూ, స్త్రీల పెట్టెలలోనూ సెట్టీ ఫిట్టింగులు సరిగా పనిచేస్తున్నాయోలేదో చూడడానికి కండక్టర్లూ, ట్రావెలింగ్ టికెట్ ఎగ్జామినర్లూ ప్రత్యేక తనిఖీలు జరుపుతున్నారు. కొన్ని మెయిలు, ఎక్స్‌ప్రెస్ రైలుబండ్లలో స్త్రీలపెట్టెలలో, "మీట నొక్కితే పనిజరిగే" ఏర్పాట్లు చేయవలసిందని రైల్వేలకు సూచన లివ్వబడ్డాయి.

దొంగతనాలవల్ల రైల్వే ఆస్తులకూ కలుగుతున్న పెద్దనష్టంపట్ల మంత్రి తీవ్రమైన ఆందోళన వ్యక్తపరిచారు. 1959-60లో అట్టి నష్టాలమొత్తం విలువ దాదాపు రు.56లక్షలు. నిరుటి నష్టాలకన్నా ఇది కొద్దిగా తక్కువ మొత్తంమీద నేరాలపరిస్థితిలో మెరుగుదల కనిపిస్తోంది. 1959-59లో నేరాల సంఖ్య 95,692కాగా, 1959-60లో ఆసంఖ్య 74,484కు తగ్గింది. నేరాలను నివారించేందుకూ, నేరస్థులను పట్టుకునేందుకూ వివిధ పథకాలు అమలు జరుగుతున్నాయి.

అంతర్రాష్ట్రీయ, అంతర్ రైల్వే మండల నేరాలనూ, నేరస్థులనూ గురించి శాస్త్రయుక్తంగా పరిశీలన సాగించేందుకు రైల్వేబోర్డులో ఒక కేంద్ర నేర పరిశీలక శాఖ ఏర్పాటు చేయబడింది.

రైల్వే నిలవడిపోలవద్ద కార్ఖానాల వద్ద విలువైన సామగ్రిని ఎవరైనా తస్కరిస్తున్నప్పుడు అవినయాన్ని తెలియజేసేందుకు వాటిచ్వారాలవద్ద ఎలక్ట్రానిక్ డిటెక్టర్లను ఏర్పాటు చేసేందుకు ప్రయోగాలు సాగుతున్నాయని రైల్వే మంత్రి అన్నారు.

సిబ్బందిసంక్షేమం

ద్వితీయ పరిణామికాకాలంలో రైల్వేలు సిబ్బంది సంక్షేమకార్యకలాపాల నిర్వహణకు దాదాపు రు. 50 కోట్లు ఖర్చుపెడుతుంది. రైల్వే సిబ్బందికి వైద్యసౌకర్యాలు క్రమానుగతంగా విస్తృతం చెందుతున్నాయి. రైల్వే ఆసుపత్రులూ, ఆరోగ్యకేంద్రాలు 1959 ఏప్రిల్ లో 518 నుంచి 1960 ఏప్రిల్ లో 552కు హెచ్చాయి. ఆసుపత్రులలో మంచాల సంఖ్య (టి.బి. రోగుల మంచాలతోసహా) 4404 నుంచి 5,164కు పెరిగింది. ప్రత్యేకంగా టి.బి. రోగుల మంచాలసంఖ్య 1066 నుంచి 1266 కి పెరిగింది.

చిన్నస్టేషన్‌లలో సిబ్బందిసౌకర్యార్థం సంచార చికిత్సాశాఖలు పనిచేస్తున్నాయి.

ఇతర సౌకర్యాలు

ద్వితీయప్రణాళిక మొదటినాలుగు సంవత్సరాలలోనూ అదనముగామరో 47 వేల వసతులునిర్మించబడ్డాయి. జరుగుతున్న సంవత్సరంలో ఇంచుమించు మరో 10 వేలయిళ్ళు తయారుకానున్నాయి. తృతీయప్రణాళిక తొలిసంవత్సరంలోకూడా దాదాపు అన్నే యిళ్ళు నిర్మించబడతాయి.

రైల్వే సిబ్బందికోసం ఏర్పాటు చేసిన 481 ఏకోపాధ్యాయ ప్రాథమిక పాఠశాలలలో 121పాఠశాలలను వచ్చే విద్యా సంవత్సరంనుంచి ఇద్దరుఉపాధ్యాయులుండే పాఠశాలలుగా మార్చాలనీ ప్రతిపాఠశాలలో తేర్చుకునే విద్యార్థులసంఖ్యను 50 నుంచి100కు పెంచాలనీ తలపెట్టబడింది. వీటికితోడు వచ్చే విద్యా సంవత్సరంనుంచి మరో 70 ఏకోపాధ్యాయ పాఠశాలలను తెరవాలని కూడా తలపెట్టారు.

సిబ్బందికి కల్పించిన ఇతరసౌకర్యాలివి: రైల్వేసిబ్బందిపిల్లలకు సబ్సిడీతో వసతిగృహాల నిర్వహణ అన్ని రైల్వే మండలాలలోనూ 15 విశ్రాంతి కేంద్రాల ఏర్పాటు. సిబ్బంది ప్రయోజక నిధినుంచి ప్రస్తుతం దాదాపు 2500 స్కాలర్ షిప్పు లివ్వబడుతున్నాయి. ఇందుకు సాలుకు ఖర్చు రు. 8 లక్షలు.

వేతన నిర్ణాయక సంఘం సిఫార్సు చేసిన రీతిని రైల్వేసిబ్బంది ప్రారంభ జీతాలను స్థిరపరిచే పనిపూర్తి కావచ్చిందనీ, బకాయిలన్నీ వచ్చే నెలాఖరునాటికి చెల్లింపబడతాయనీకూడా రైల్వేమంత్రి వెల్లడించారు. సిబ్బంది జీతభత్యాలనుగురించి సంఘం చేసిన ముఖ్యమైన సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించడం ఫలితంగా సుమారు 10లక్షల ఉద్యోగుల సగటు నెలసరి ఆదాయం రు. 7 పెరిగింది.

రైల్వే సహకార సంఘాలు

రైల్వేలలో సరుకు చేరవేతకు సంబంధించిన కూలికంట్రాక్టులను నిర్వహించేందుకుకార్మికసహకారసంఘాలు ఏర్పరుచుకునేందుకు ప్రోత్సాహమివ్వబడుతోంది. అలాంటి 12 సంఘాలకు 18 స్టేషనులలో సాలుకు మొత్తము దాదాపు రు. 10 లక్షల విలువచేసే రైల్వే కంట్రాక్టుపనులు అప్పగించారు రైల్వేసిబ్బంది ప్రయోజనార్థం అనేక వాడకందార్ల సహకార సంఘాలు యిదివరకటినుంచీ పనిచేస్తున్నాయి

రైల్వేలలో కార్మిక సంబంధాలను గురించిప్రస్తావిస్తూ, దురదృష్టవశాత్తు 1960 జూలైలో వార్షికంగా సమ్మె జరగడంతప్ప, ఆసంబంధాలు శుభప్రదంగానే వున్నాయని మంత్రిచెప్పారు. ఆసమ్మె జరిగినప్పుడు దాదాపురిన్నర లక్షల పురుషుల పనిరోజులు నష్టమయ్యాయి. చాలా రంగాలలో సిబ్బంది సహకారం సాధించేందుకు రైల్వేలు సర్వదాకృషిచేస్తున్నాయని ఆయన అన్నారు.

ఈలక్ష్యసాధనకే రైల్వేలలో వివిధ స్థాయిలలో 350 సంయుక్తసంఘాలు నియమించబడ్డాయి. పనిపాటవం పెంపొందించేందుకూ, పొదుపుసాధించేందుకూ ప్రయాణాలు సురక్షితంగా సాగేటట్లు చూడడానికీ, ప్రయాణికుల సౌకర్యాల కల్పన- వీటికి సంబంధించి రైల్వేసిబ్బంది యీసంఘాల ద్వారా తగుసూచన లిచ్చేందుకు వీలవుతుంది.

సిబ్బంది శిక్షణ సౌకర్యాల పెంపుదల, బాగాపనిచేసినవారికి ప్రోత్సాహక బహుమతులివ్వడం, వినోద, సాంస్కృతిక కార్యకలాపాలు, రైల్వేలలో క్రమంగా హిందీభాషను ప్రవేశపెట్టడం—వీటికి సంబంధించి తీసుకుంటున్న వివిధచర్యలను గురించికూడా రైల్వేమంత్రి ప్రస్తావించారు.

నగర వార్తలు

నాగార్జున సాగర్ ప్రాజెక్టు సందర్శన

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రాంతాన్ని జనవరి నెలలో 84,293 మంది సందర్శించినట్లు అంచనా వేయబడుచున్నది.

ఖాదీ గ్రామపరిశ్రమలబోర్డు కొత్త ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామ పరిశ్రమల బోర్డుకు కేటాయించబడ్డ ఉద్యోగి శ్రీ ఎం. వి. రాజగోపాల్ యీ నెల 11 న బోర్డు కార్యనిర్వహణాధికారి బాధ్యతలను స్వీకరించారు.

సివిల్ పెన్షనర్ల సలహా సంఘం

సివిల్ పెన్షనర్ల కేంద్ర సంస్థ సలహా సంఘం యిక్కడ సమావేశమై జిల్లా సంఘాలు నెలకొల్పుటకు వీలుగా యిటీవల నిబంధనావళిని రూపొందించారు. సమావేశానికి మాజీ రిటెన్యూ కమిషనర్ శ్రీ రాయ్ బర్మన్ రాయ్ అధ్యక్షత వహించారు.

జనాభాలెక్కల సేకరణ

ఆంధ్రప్రదేశ్ జనాభాలెక్కల శాఖ సూపరింటెండెంటు సూచనపై, హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ కమీషనరు శ్రీగణకులకూ, పర్యవేక్షకులకూ సహాయం అందజేసేవిషయాన్ని గురించి శానిటరీ సిబ్బందికి కొన్ని ఉత్తర్వులు జారీచేశారు.

ఈఉత్తర్వు ప్రకారం శానిటరీఇన్స్పెక్టర్లూ, శానిటరీ జవానులూ గణకులకు సహాయపడాలి. శానిటరీ జవానులు శ్రీ గణకుల వెంటవుండి వారు జనాభాలెక్కలు సేకరించడానికితోడ్పడాలి. ఈ ఉత్తర్వులు పాటించక నిర్లక్ష్యంచేసినపక్షంలో తీవ్రమయినచర్య తీసుకోబడుతుందని కమీషనరు హెచ్చరిక చేశారు.

కరీంనగరంజిల్లాలో మద్యనిషేధ కార్యక్రమం

కరీంనగరం, ఫిబ్రవరి 16

గాంధీజీ అస్థిక నిమజ్జనదిన సందర్భము పురస్కరించుకొని ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారము మద్య విక్రయశాలలను మూసి యుంచుటకు జిల్లా సర్వోదయ మండలి కార్యకర్తలు కరీంనగరంజిల్లాలో పలుచోట్ల కృషిసలిపిరి.

వడ్లూరు గ్రామములో శ్రీ రాంరెడ్డిగారును తోటపల్లిలో శ్రీ రామపతి రావు, కొండల్ రావుగారలు కృషి సలిపిరి.

సుల్తాన్ బాజార్ తాలూకాలో వినోబానగరం అనుగ్రామదాన గ్రామవాసులు స్త్రీలు, పురుషులు గుంపులు గుంపులుగా బయలుదేరి కమాన్‌పురం గుండారం మున్నగు పరిసర గ్రామాలకు వెళ్ళి ప్రచారముద్వారా సచ్చెపెప్పి కల్లు దుకాణములను మూసివేయించి కల్లును విక్రయించకుండా సాయశక్తుల పాటుబడిరి.

కరీంనగరములో బి. మల్లేశం తిరుపతిరావు, రాజయ్య, వెంకటరామారావు మున్నగు ఖాదీ సర్వోదయ కార్యకర్తలు సారాయి, కల్లు దుకాణముల ముందు త్రాగవద్దని ప్రచారముగావించిరి. సారాదుకాణదారులు దొంగతనముగా సారాయిని విక్రయించుచున్నారని తెలుసుకొని దానిని నిరోధించుటకై కృషి చేసిరి.

అమ్మకమునకు

మంచిస్థితిలోవుండి నడచుచున్న 1948 మోడల్ బైక్ సెడెన్ అమ్మకమునకు గలదు.

వివరములకు:

మెసర్సు పాట్నీ & కంపెనీ ప్రయివేట్ లిమిటెట్

87, సరోజినీదేవిరోడ్,

సికింద్రాబాదు.

గోధుమ రవాణా

కొత్తఢిల్లీ, ఫిబ్రవరి 16

గోధుమసరఫరాఅధికంగాఉన్నందువల్ల గోధుమ రవాణాకుగల మాండలిక నిషేధాల తొలగించడానికి కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నదని నేడు లోకసభలో కేంద్రఆహారమంత్రి ఎస్. కె. పాటిల్ తెలిపారు.

సెంట్రల్ రైల్వే

వేలపు అమ్మకం నోటీసు

1890 సంవత్సరపు భారత రైల్వేల చట్టము 9 యొక్క 55 మరియు 56 సెక్షన్‌ల అనుసరించి సికింద్రాబాద్‌లోని అన్‌కనెక్టెడ్ గూడ్సు మరియు పార్సిల్ ఆఫీసులో 1961 మార్చి 5వ తేదీ ఆదివారం ఉదయం 10-30 నిముషాలనుండి సాయంత్రం 5 గంటల వరకు ఎంటర్ చేయబడని మిగులుగాఉన్న ఇనుప మరియు గాజు సామగ్రి ఇతర చిల్లర వస్తువులు బహిరంగ వేలము ద్వారా విక్రయించబడుతవి. ఈ విక్రయపు హర్రాజునకు వారము రోజులకు ముందుగా సికింద్రాబాద్‌లోని అన్‌కనెక్టెడ్ గూడ్స్ అండ్ పార్సిల్ ఆఫీసు ఇన్‌ఛార్జి క్లర్కు వద్ద హర్రాజుకు పెట్టబడు వస్తువులు మరియు వాని అమ్మకపు షరతుల వివరాల తెలిపే సైక్లోస్టైయిలు కాపీలు లభించగలవు. ఈ సందర్భములో పూర్తి వివరములు సికింద్రాబాద్‌లోని క్లెయిమ్స్‌సూపరింటెండెంట్ నుండి గూడా పొందవచ్చును. వస్తువుల 1961 మార్చి నాల్గవ తేదీ శనివారమునాడు ఉదయం 11 నుండి పగలు 1 గంట వరకు మరియు పగలు 2 గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు తనిఖీ చేసుకోవచ్చును.

హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్

బేగంపేట

హైద్రాబాద్ పబ్లిక్‌స్కూల్ నందు, మాధ్యమికోన్నత తరగతులలో బోధనకు, ఇంగ్లీషుభాష తెలిసిన తెలుగు టీచరు 22-2-1961 నుండి 31-3-1961 వరకు తాత్కాలికముగా పనిచేయుటకు కావలయును.

కనీస విద్యార్హతలు.

1. తెలుగులో పట్టభద్రుడు లేక సమానయోగ్యత.
2. శిక్షణపొందిన లేక ఉన్నతపాఠశాల తరగతులలో 5 సం॥ల బోధనానుభవము కలిగివుండవలెను.

వేతనము: నెలకు అన్నీకలుపుకొని ఐ. టి. రూ. 150/-

ఆటలందును, లేక వ్యావహరచనా నైపుణ్యము లోను పిల్లలకు సహాయము చేయగలిగిన సామర్థ్యముపొంది యుండవలెను.

దరఖాస్తు ఫారములు, తమ స్వదస్తూరితో సర్టిఫికేట్ టెస్టిమోనియల్స్ జతపరచి ప్రిన్సిపాల్, హైద్రాబాద్ పబ్లిక్‌స్కూల్, బేగంపేటకు 20-2-1961 లోగా చేరునట్లు పంపవలెను.

కొద్దిజాబితాలోగల అభ్యర్థులు 21-2-1961 ఉదయం 10 గంటలకు పిలువబడితే ఇంటర్వ్యూకు తమ స్వంతఖర్చుతో రావలెను.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

కార్యదర్శి కార్యాలయం

16 ఫిబ్రవరి 1961

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ యొక్క 1961-62 సంవత్సరపు బడ్జెటు అంచనాలపై స్టాండింగ్ కమిటి చేసిన సిఫారసుల పరిశీలించుటకు హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషను యొక్క వాయిదాపడిన సమావేశము దారుష్షఫాలోని మున్సిపల్ కార్పొరేషను హాలులో 1961 ఫిబ్రవరి 17 వ తేదీ ఉదయం 11 గంటలనుంచి జరుగుతుంది.

టెండరు నోటీసు

ఈ దిగువ పనులకయి 10 3-1961 నాడు 18-0-0 గంటల వరకు నిర్ణీత ఫారములపై టెండర్లు స్వీకరించ బడుతవి.

పనిపేరు	ఉజ్జాయింపు మొత్తం	చెల్లించ వలసిన డిపాజిటు
నెక్కొండ- కేసముద్రం మధ్యక్రాసింగ్ స్టేషన్ నిర్